

www.vibharenews.com

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY







PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి మంగళవారం 07-02-2023 సంపుటి : 04 సంచిక : 144 పేజీలు : 4 వెల : రూ 3-00


## రాజధాని అంశంపై ఈనెల 23న సుప్రీంలో విచారణ



దిల్లీ: ఏపీ రాజధాని అమరావతిపై దాఖలైన పిటిషన్ల విచారణ అంశం సుప్రీంకోర్టులో ప్రస్తావనకు వచ్చింది. పిటిషన్లను త్వరితగతిన విచారించాలని జస్టిస్ కె.ఎం. జోసెఫ్, జస్టిస్ నాగరత్న ధర్మాసనం వద్ద రాష్ట్ర ప్రభుత్వ తరఫున సీనియర్ న్యాయవాది నిరంజన్‌రెడ్డి ప్రస్తావించారు. దీనిపై అమరావతి ప్రాంత రైతులు, ఇతర ప్రతివాదుల తరఫు న్యాయవాదులు స్పందిస్తూ ఈ కేసులో తమకు న్యాయస్థానం ఇచ్చిన నోటీసులు జనవరి 27న అందాయని పేర్కొన్నారు. ఆరోజే తాము ఈ విషయాన్ని ప్రస్తావించేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ విచారణ జరగనందున తమకు ఇప్పటి నుంచి కనీసం 2 వారాల సమయం ఇస్తే కౌంటర్ దాఖలు చేస్తామని తెలిపారు. రైతుల తరఫు న్యాయవాదులకే ఇతర ప్రతివాదుల తరఫు న్యాయవాదులు సమర్థించారు. ఇరుపక్షాలు ప్రస్తావించిన అంశాలపై చర్చించిన అనంతరం ఈ కేసు తదుపరి విచారణను ఫిబ్రవరి 23కి వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ కె.ఎం.జోసెఫ్, జస్టిస్ నాగరత్న ధర్మాసనం స్పష్టం చేసింది. ఆలోపు ప్రతివాదులు కౌంటర్ దాఖలు చేయాలని.. మరోవైపు ప్రభుత్వం కూడా ఆలోపు సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. రాజధానిని నిర్ణయించుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు గతేడాది మార్చి 3న ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ రాష్ట్రం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు తీర్పునకు అనుకూలంగా పలువురు రైతులు సుప్రీంకోర్టులో పిటిషన్లు వేశారు. వాటిపై గతేడాది నవంబరు 28న సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. నాడు కేసు విచారణను జనవరి 31కి వాయిదా వేశారు. కానీ ఆరోజు విచారణకు రాలేదు. ఈ నేపథ్యంలో తదుపరి విచారణ తేదీని (ఫిబ్రవరి 23) సుప్రీంకోర్టు ఖరారు చేసింది.

## స్పందన సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు



కర్నూలు, ఫిబ్రవరి 06: ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం ఉండకూడదని, అర్జీలు రీ ఓపెన్ కాకుండా నాణ్యమైన పరిష్కారాన్ని ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన స్పందన కార్యక్రమం లో జాయింట్ కలెక్టర్ రామ సుందర్ రెడ్డి తో కలిసి కలెక్టర్ ప్రజల సమస్యలకు సంబంధించిన వినతులను స్వీకరించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మండలాల్లో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. అర్జీల స్వీకరణ అనంతరం కలెక్టర్ స్పందన అర్జీల పరిష్కారం, ఇతర అంశాలపై జిల్లా అధికారులతో నేరుగాను, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా, మండల స్థాయి అధికారులతో పాటు సచివాలయ సిబ్బంది స్పందన కార్యక్రమాన్ని సీరియస్ గా తీసుకోవాలన్నారు. ఒక్క సమస్య కూడా రీ ఓపెన్ కాలేదని, ఇదే విధంగా సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపి అర్జీలు రీ ఓపెన్ కాకుండా శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జగనన్నకు చెపుదాం కార్యక్రమం కింద 1902 కాల్ సెంటర్ ద్వారా ప్రజల సమస్యలు నేరుగా ముఖ్యమంత్రి దృష్టికి వెళతాయని, వీటిని సిఎం కార్యాలయం పర్యవేక్షిస్తోందని కలెక్టర్ తెలిపారు.. ఈ కార్యక్రమం ద్వారా వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రైతు భరోసా కేంద్రాల్లో విధులు నిర్వహించేందుకు ఒక్కో కేంద్రానికి ఒక వలంటీర్ ను రైతు మిత్రగా నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చామని, ఈ ఉత్తర్వులు కచ్చితంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపీడివోలు, మండల వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. స్పందన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కొన్ని వినతులు1) కర్నూలు మండలం రుద్రవరం గ్రామనికి చెందిన బాలమ్మ చి/నీ లేట్ జయన్న వ్రాసుకున్న విన్నపం ఏమనగా సర్వే నంబర్ 504 లో 0.31 సెంట్ల భూమి ఉందని, ఆన్లైన్ లో వేరే వాళ్ళ పేరు మీద నమోదు చేశారని, ఆన్లైన్లో వాళ్ళ పేరు తీసివేసి తన పేరు మీద నమోదు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. 2) ఓర్వకల్ మండలం కొంతలపాడు గ్రామానికి చెందిన ఎల్.నాగమయ్య వా/నీ నాగన్న వ్రాసుకున్న విన్నపం ఏమనగా మిదివేముల గ్రామంలో సర్వే నంబర్ 512 నందు 2 ఎకరాల 50 సెంట్ల భూమి ఉందని, ఆన్లైన్ లో 1 ఎకరా 50 సెంట్లు మాత్రమే నమోదు అయిందని మిగిలిన 1 ఎకరా భూమి ఆన్లైన్ లో చూపించడం లేదని. కావున దయచేసి డాక్యుమెంట్లను పరిశీలించి మిగిలిన 1 ఎకరా భూమిని ఆన్లైన్ లో నమోదు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. 3)నెరుదుప్పల గ్రామం గొనేగండ్ల మండలానికి చెందిన సి.మలమ్మ చి/నీ లేట్ ఉరుకుంద వ్రాసుకున్న విన్నపం ఏమనగా తన భర్త గుండెపోటుతో నవంబర్ నెలలో చనిపోయాడని తనకి ఇద్దరు కూతుర్లు ఒక కుమారుడు ఉన్నారని ఇల్లు గడవడనికి పిల్లలను పోషించుకోవడానికి చాలా కష్టంగా మారిందని. కావున తనకు వితంతువు పెన్షన్ ఇప్పించవలసిందిగా కోరుతూ అర్జీ సమర్పించారు.

## పార్లమెంట్ ఉభయసభలు వాయిదా

న్యూఢిల్లీ: అదానీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్‌లో అవినీతి, అక్రమాలపై చర్చ జరుపాలంటూ ప్రతిపక్షాలు చేపట్టిన ఆందోళనలతో పార్లమెంట్ ఉభయసభలు దద్దరిల్లాయి. అదానీ గ్రూప్‌లో అవకతవకలను వెలికితీయడానికి జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)ని ఏర్పాటు చేయాలని ప్రతిపక్ష సభ్యులు పట్టుబట్టారు. కానీ, లోక్‌సభలో స్పీకర్‌గానీ, రాజ్యసభలో చైర్మన్‌గానీ వారి డిమాండ్స్‌ను అంగీకరించలేదు. దాంతో ప్రతిపక్ష ఎంపీలు ఆందోళనకు దిగారు. లోక్‌సభలో స్పీకర్ పోడియంలోకి, రాజ్యసభలో వెల్‌లోకి దూసుకెళ్లి ఎంపీలు ఆందోళనకు దిగారు. ఇలా పోడియంలోకి దూసుకొచ్చి ఆందోళన చేయడం భారతీయ సాంప్రదాయం కాదని స్పీకర్ ఓంబిర్లా వారించినా సభ్యులు వినిపించుకోలేదు.



అటు రాజ్యసభ కూడా విపక్ష సభ్యుల నినాదాలదో మార్మోగింది. ఈ క్రమంలో పార్లమెంటు ఉభయసభలు మధ్యాహ్నం 2.00 గంటల వరకు వాయిదా పడ్డాయి. వాయిదా అనంతరం సభలు ప్రారంభమైనప్పటికీ సేమ్ సీన్ రిపీట్ అయ్యింది. లోక్‌సభలో, రాజ్యసభలో ప్రతిపక్ష ఎంపీల నినాదాల జోరు కొనసాగింది. రాజ్యసభలో ఎవరి స్థానాల్లోకి వాళ్లు వెళ్లాలంటూ చైర్మన్ ధన్‌కడ్ చేసిన విజ్ఞప్తిని ఎవరూ లెక్కచేయలేదు. దాంతో ఉభయసభలు రేపటికి వాయిదాపడ్డాయి.

## ఎమ్మెల్యేలకు ఎర కేసు.. హైకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి చుక్కెదురు

హైదరాబాద్: ఎమ్మెల్యేలకు ఎర కేసులో తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో చుక్కెదురైంది. కేసును సీబీఐకి అప్పగించొద్దంటూ రాష్ట్ర ప్రభుత్వం, భారాస ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్లను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. సీబీఐకి అప్పగిస్తూ గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును తప్పుబట్టలేమని.. అందులో జోక్యం చేసుకోలేమని హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. మరోవైపు హైకోర్టు తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో ఉందని.. తీర్పును 15 రోజుల పాటు అమలు చేయకుండా చూడాలని సీజే ధర్మాసనాన్ని అడ్వకేట్ జనరల్ కోరారు. అయితే దానికి హైకోర్టు నిరాకరించింది. ఎమ్మెల్యేలకు ఎర కేసును సీబీఐకి బదిలీ చేయాలని గతంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విజయసేన్‌రెడ్డి తీర్పు ఇచ్చారు. సిట్‌తో పాటు ఇప్పటి వరకు జరిగిన దర్యాప్తును కూడా హైకోర్టు రద్దు చేసింది. సింగిల్ జడ్జి తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం డివిజన్ బెంచ్‌కు అప్పీలు చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ ఎన్.తుకారాం ధర్మాసనం అప్పీలుపై సుదీర్ఘ విచారణ జరిపి తీర్పును రిజర్వు చేసింది. సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ హైకోర్టు డివిజన్ బెంచ్ తాజాగా తీర్పు వెలువరించింది.



## ఆశా మాలవ్యకు సీఎం జగన్ అభినందనలు.. రూ. 10 లక్షల నగదు ప్రోత్సహకం

అమరావతి: తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని పర్వతారోహకురాలు ఆశా మాలవ్య సోమవారం కలిశారు. ఈ సందర్భంగా సీఎం ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. కొద్దిరోజులుగా సైక్లింగ్ చేస్తూ అనేక రాష్ట్రాలలో పర్యటిస్తున్న ఆశా లక్ష్యం నెరవేరాలని సీఎం జగన్ ఆకాంక్షించారు. రూ. 10 లక్షల నగదు ప్రోత్సాహకాన్ని సీఎం ప్రకటించారు. సైకిల్‌పై దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 25,000 కిలో మీటర్లు ప్రయాణించాలని లక్ష్యంగా పెట్టుకున్నానని చెప్పిన ఆశా.. ఇప్పటివరకు ఏపీ సహా 8 రాష్ట్రాల్లో 8 వేలకు పైగా కిలోమీటర్లు పూర్తయిందని సీఎంకి వివరించారు. మధ్యప్రదేశ్‌లోని రాజ్‌ఘర్ జిల్లా నతారామ్ గ్రామానికి చెందిన ఆశా మాలవ్య మహిళా భద్రత, మహిళా సాధికారత అంశాలను విస్తృతంగా సమాజంలోకి తీసుకెళ్ళేందుకు దేశవ్యాప్తంగా ఒంటరిగా సైకిల్‌యాత్ర చేస్తున్నారు. సీఎం కలిసిన అనంతరం ఆశా మాలవ్య మీడియాతో మాట్లాడుతూ, స్కూల్స్, కాలేజీల్లో అమ్మాయిల కోసం సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన వైఎస్ జగన్‌లాంటి ముఖ్యమంత్రి దేశానికే ఆదర్శమన్నారు. "ప్రస్తుతం నేను 25వేల కిలోమీటర్ల సంపూర్ణ భారత యాత్ర చేస్తున్నాను. నవంబర్ 1న భోపాల్‌లో నా సైకిల్ యాత్ర ప్రారంభించి నేడు విజయవాడ చేరుకున్నాను. మొత్తం 28రాష్ట్రాల్లో నా యాత్ర నిర్వహించాలనేది టార్గెట్ ఇప్పటికే 7రాష్ట్రాల్లో నా సైకిల్ యాత్ర పూర్తయింది" అని ఆమె పేర్కొన్నారు. భారత దేశం మహిళలకు అంత సురక్షితమైన దేశం కాదని విదేశాల్లో తప్పుడు అభిప్రాయం ఉంది. మహిళలకు భారతదేశంలో పూర్తి భద్రత ఉందని నేను ప్రపంచానికి చాటి చెప్పాలనుకుంటున్నాను. నేను ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిగారిని కలిశాను. సీఎంని కలవడం ఎంతో ఉద్వేగంగా, గర్వంగా ఉంది. దేశం అభివృద్ధితో పాటు మహిళల భద్రతలాంటి విషయాలపై ముఖ్యమంత్రి అభిప్రాయాలు ఎంతో గొప్పగా ఉన్నాయి" అని ఆశా మాలవ్య అన్నారు.:విశాఖ అమ్మాయి.. భారీ ప్యాకేజ్‌తో కొలువు

"మహిళల భద్రత కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్నో కార్యక్రమాలను చేపట్టింది. ఏపీలో మహిళల భద్రత కోసం దిశా యాప్ ప్రవేశపెట్టారు. నేను దిశా యాప్ డౌన్‌లోడ్ చేసుకుని దానిని చెక్ చేశాను. దిశా యాప్ ఎంతో గొప్పగా పనిచేస్తోంది. ఏపీలో మహిళలు మాత్రమే కాదు అందరూ సురక్షితంగా ఉన్నారు. నా ఆశయం కోసం ముఖ్యమంత్రి నాకు 10లక్షల రూపాయలు ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉంది. నేను తిరుపతి వద్ద రాష్ట్రంలోకి ప్రవేశించాను. అక్కడి నుంచి నాకు ప్రత్యేక రక్షణ అందించారు" అని ఆశా మాలవ్య చెప్పారు.



## లోకేష్‌పై కొడాలి నాని ఫైర్.. ఎమ్మెల్యేగా ఓడిపోయినోడితో..

విజయవాడ: తనతో బహిరంగ చర్చకు వచ్చే అర్హత లోకేష్‌కు లేదని మాజీ మంత్రి కొడాలి నాని అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఎమ్మెల్యేగా




ఓడిపోయినోడితో నాలుగు సార్లు ఎమ్మెల్యేనైన నేను చర్చించడమేంటి అని ప్రశ్నించారు."మా ప్రభుత్వంలో నాణ్యమైన బియ్యం ప్రతి ఇంటికి ఇస్తున్నాం. బండ బియ్యం తిన్న బడుద్దాయి నారా లోకేష్ నన్నేదో చేస్తామని టీడీపీ వాళ్లు చేతకాని ప్రకటనలు ఇస్తున్నారు. టీడీపీలో ఎవడు నా బొచ్చు కూడా పీకలేరు. లోకేష్ యాత్రలో ఎన్ని అడుగులేస్తే టీడీపీ అంత పాతాళానికి వెళ్తుంది. పోలీసుల బూట్లు తుడవడానికి కూడా లోకేష్ పనికిరాడని కొడాలి నాని దుయ్యబట్టారు.

## వాలంటీర్లపై మంత్రి ధర్మాన కీలక వ్యాఖ్యలు

శ్రీకాకుళం: టీడీపీ అధినేత చంద్రబాబుపై మంత్రి ధర్మాన ప్రసాదరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవేళ చంద్రబాబు ప్రభుత్వం వస్తే మొట్టమొదటగా తుపాకీ పేలేది వాలంటీర్లపేనే అని కామెంట్స్ చేశారు. కాగా, మంత్రి ధర్మాన సోమవారం శ్రీకాకుళంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధర్మాన మాట్లాడుతూ.. 'చంద్రబాబు కోసమే ఈనాడు అసత్య కథనాలు ప్రచురిస్తోంది. చంద్రబాబు అధికారంలోకి వస్తే మొదట తుపాకీ పేలేది వాలంటీర్లపైనే. ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు చెప్పాల్సింది వాలంటీర్లే. అయితే, వాలంటీర్లు తెలివైన వారు కాబట్టి ప్రజలకు అవగాహన కల్పించాలి' అని వారిని కోరారు.



## ప్రమాణ స్వీకారం చేసిన సుప్రీంకోర్టు నూతన న్యాయమూర్తులు




హైదరాబాద్: సుప్రీంకోర్టు నూతన న్యాయమూర్తులుగా కొలీజియం సిఫారసు చేసిన ఐదుగురి జడ్జిలు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. మణిపూర్ హైకోర్టు చీఫ్ జస్టిస్ పీవీ సంజయ్ కుమార్, రాజస్థాన్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పంకజ్ మిత్తల్, పాట్నా హైకోర్టు సీజే జస్టిస్ సంజయ్ కరోల్, పాట్నా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎహసానుద్దీన్ అమానుల్లా, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మనోజ్ మిశ్రాకు సుప్రీం జడ్జీలుగా పదోన్నతి లభించిన విషయం తెలిసిందే. ఈ ఐదుగురి పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం గత ఏడాది డిసెంబర్ 13న సిఫారసు చేయగా.. కేంద్రం దాదాపు రెండు నెలలకు ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో తాజాగా వీరు ఐదుగురు సుప్రీంకోర్టు నూతన న్యాయమూర్తులుగా ప్రమాణం చేశారు. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ కొత్త జడ్జిలతో ప్రమాణం చేయించారు. దీంతో సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 32కి చేరింది. జస్టిస్ పీవీ సంజయ్‌కుమార్1963, ఆగస్టు 14న జన్మించారు. తల్లిదండ్రులు పద్మావతమ్మ, రామచంద్రారెడ్డి. వీరిది కడప జిల్లా, అయితే సంజయ్‌కుమార్ పుట్టి పెరిగిందంతా హైదరాబాద్‌లోనే. నిజాం కాలేజీలో కామర్స్‌లో గ్రాడ్యుయేషన్ చేశారు. ఢిల్లీ యూనివర్సిటీ నుంచి 1988లో న్యాయశాస్త్రంలో పట్టా పొందారు. పి రామచంద్రారెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో అడ్వకేట్ జనరల్‌గా 1969–82 మధ్య పనిచేశారు. సంజయ్‌కుమార్ 1988లో న్యాయవాదిగా పేరు నమోదు చేసుకొన్నారు. 2000–03 మధ్య ప్రభుత్వ న్యాయవాదిగా పనిచేశారు. 2008 ఆగస్టులో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో అదనపు జడ్జిగా పదోన్నతి పొందిన ఆయన.. 2010, జనవరి 20న శాశ్వత న్యాయమూర్తి అయ్యారు. 2019లో పంజాబ్, హర్యానా హైకోర్టు న్యాయమూర్తిగా బదిలీ అయిన జస్టిస్ సంజయ్‌కుమార్, 2021, ఫిబ్రవరిలో మణిపూర్ హైకోర్టు సీజే అయ్యారు.

జస్టిస్ పంకజ్ మిత్తల్

1982లో అలహాబాద్ యూనివర్సిటీ నుంచి గ్రాడ్యుయేషన్ పొందిన జస్టిస్ పంకజ్ మిత్తల్.. మీరట్‌లో ఎల్‌ఎల్‌బీ చేశారు. 1985 నుంచి అలహాబాద్ హైకోర్టులో ప్రాక్టీస్ చేశారు. 2021, జనవరిలో జమ్ముకశ్మీర్ సీజేగా పదోన్నతి పొందారు. జస్టిస్ సంజయ్ కరోల్‌పాట్నా హైకోర్టు సీజేగా 2019, నవంబర్‌లో నియమితుల య్యారు. అంతకుముందు త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. త్రిపుర స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ పాట్రాన్–ఇన్–చీఫ్‌గా, త్రిపుర జ్యుడీషియల్ అకాడమీ చైర్మన్‌గా విధులు నిర్వర్తించారు. జస్టిస్ ఎహసానుద్దీన్ అమానుల్లాపాట్నా హైకోర్టు న్యాయమూర్తిగా 2011లో నియామకం పొందారు. ఆ తర్వాత 2021లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కు.. మళ్లీ 2022, జూన్‌లో పాట్నా హైకోర్టు బదిలీ అయ్యారు. 1963, మే 11న జన్మించిన జస్టిస్ అమనుల్లా.. 1991లో బీహార్ స్టేట్ బార్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకొన్నారు. జస్టిస్ మనోజ్ మిశ్రాఅలహాబాద్ యూనివర్సిటీ నుంచి లా పట్టా పొందారు. 2011లో అలహాబాద్ హైకోర్టు అదనపు జడ్జీగా పదోన్నతి పొందారు. 2013లో శాశ్వత న్యాయమూర్తి అయ్యారు.

# సంపాదకీయం

మంగళవారం 07-02-2023

## ఆరని ఆదానీ ప్రకంపనలు...

హిండెన్ బర్గ్ నివేదిక సంచలనం రేపుతోంది. ప్రముఖ వ్యాపార వేత్త ఆదానీకి చెందిన ఆదానీ గ్రూప్స్ తన షేర్లలో అక్రమాలకు పాల్పడిందని హిండెన్ బర్గ్ ఓ నివేదికను విడుదల చేసింది. అప్పటి నుంచి ఆదానీ కంపెనీ షేర్లు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నాయి. దీంతో పాటు స్టాక్ మార్కెట్ మొత్తాన్ని ఈ నివేదిక కుదిపిస్తోంది. గౌతమ్ ఆదానీ గురించి దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. జేబులో వంద రూపాయలతో ముంబై వచ్చి ఆసియాలోనే అతి పెద్ద వ్యాపార సామ్రాజ్యాన్ని ఆయన ఏర్పరిచారు. ఆయన జీవిత ప్రస్థానంలో ఎత్తుపల్లాల గురించి ఓ సారి చూస్తే?గౌతమ్ ఆదానీ గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జన్మించారు. ఆయన తండ్రి వస్త్ర వ్యాపారం చేసేవారు. కానీ తన తండ్రిలాగా వస్త్ర వ్యాపారం కాకుండా వేరే ఏదైనా కొత్తగా చేయాలని ఆయన ఆలోచించే వారు. ఆ కోరిక రోజు రోజుకూ పెరుగుతూ వచ్చింది.ఆయనకు చదువు పట్ల పెద్దగా ఆసక్తి ఉండేది కాదని, కాలేజీలో చదువుతున్న సమయంలో ఫెయిల్ అయినట్టు తనకు ఎప్పుడూ కలలు వస్తుండేవన్నారు. ఆ భయంతోనే కాలేజీకి సరిగా వెళ్లే వారు కాదని ఆయన పలు ఇంటర్వ్యూల్లో చెప్పారు. ఈ క్రమంలో ఇంటర్ సెకండియర్ లో ఫెయిల్ అయినట్టు చెప్పారు.దీంతో ఏం చేయాలని బాగా ఆలోచించారట. ఆ తర్వాత జేబులో వంద రూపాయలతో ముంబైకి చేరుకున్నారు. ముంబైలో ఓ వజ్రాల వ్యాపారి వద్ద ఆయన పని చేశారు. ఆ క్రమంలో బిజినెస్‌కు కావాల్సిన మెలకువలను ఆయన నేర్చుకున్నారు. ఆ అనుభవం, మెలకువలతో ఆయనే స్వయంగా వజ్రాల వ్యాపారంలోకి దిగారు. ఆ తర్వాత అంచలంచెలుగా ఎదిగా ఆసియాలోనే నెంబర్ 1 వ్యాపార వేత్తగా ఎదిగారు. అయితే ఈ విషయమై కేంద్ర ప్రభుత్వం మౌనం వహిస్తుండడం, కనీసం పార్లమెంట్‌లో ఈ విషయంలో ఓ ప్రకటన చేయడానికి గాని, చర్చించడానికి గాని సుముఖంగా లేకపోవడంతో రాజకీయ ప్రకంపనలకు దారితీసే అవకాశాలు కూడా కనిపిస్తున్నాయి. కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రభుత్వ అండదండలతోనే అకస్మాత్తుగా దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే అతిపెద్ద సంపన్నుడిగా ఎదిగిన అదానీకి దూరం జరిగి, తన విశ్వసనీయతను పెంపొందింప చేసుకొనే అవకాశం ఇది అంటూ ప్రముఖ ఆర్థికవేత్త, బిజెపి మాజీ ఎంపి డా. సుబ్రమణియన్ స్వామి ఈ సందర్భంగా ప్రభుత్వానికి హితవు చెప్పారు.అదానీ తనపై వచ్చిన ఆరోపణల నుండి కోర్టు ద్వారా విముక్తుడయ్యే వరకు అతనికి దూరంగా మోడీ జరగడం బిజెపి ప్రయోజనాల దృష్ట్యా చాలా అవసరమని డా. స్వామి స్పష్టం చేశారు. లేకుంటే వాటర్‌గేట్ స్కామ్‌లో 1973 –79లో రిపబ్లికన్‌లు తీవ్రం గా నష్టపోయిన విధంగా, 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి కూడా తీవ్రంగా నష్టపోతుందని ఆయన హెచ్చరించారు. రాబోయే రోజులలో ఈ కుంభకోణాలకు సంబంధించి మరి అనేక కోణాలు సహితం బహిర్గతమయ్యే అవకాశంఉందని ఆయన సూచించారు. పారిశ్రామిక వేత్తలు, ఆర్థికపరమైన అక్రమాలకు పాల్పడిన వారు రాజకీయ పలుకుబడులు ఉపయోగించుకోవడం మన దేశంలో కొత్త ఏమీ కాదు. ఎవ్వరు అధికారంలో ఉంటె వారికి సన్నిహితంగా ఉంటూ చట్టాల ఇబ్బందుల నుండి సులభంగా బయటపడే ప్రయత్నం చేస్తుంటారు. ఆ విధంగా ధీరూభాయి అంబానీకి మొదటగా ఆపన్నహస్తం అందించిన నాడు కేంద్రంలో వాణిజ్య శాఖ మంత్రిగా ఉన్న ప్రణబ్ ముఖర్జీ. ఆ తర్వాత కేంద్రంలో ఏ ప్రభుత్వం ఉన్నప్పటికీ ఆయనను కాదని వెళ్లలేని పరిస్థితులు ఏర్పరచుకున్నారు.అదానీ సహితం తనకు మొదటగా తోడ్పడింది రాజీవ్ గాంధీ ఉదారవాద విధానాలని బహిరంగంగానే చెప్పారు. ఆ తర్వాత కేంద్రంలోని ప్రతి ప్రభుత్వం తనకు సహకరించినట్లు చెప్పుకొచ్చారు. అయితే గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుండి మోడీతో ఏర్పర్చుకున్న సాన్నిహిత్యాన్ని ఆసరా చేసుకొని ప్రభుత్వ విధానాలను విశేషంగా ప్రభావితం చేస్తూ ఎవ్వరూ ఊహించనిరీతిలో తన సంపదను పెంచుకొంటూ ఉండడంతో అందరి దృష్టిని ఆకట్టుకొంటున్నారు. ముఖ్యమంత్రిగా, ప్రధాన మంత్రిగా మోడీ జరిపిన ప్రతి విదేశీ పర్యటనలో అదానీ కీలక పాత్ర వహిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ఆయన స్వయంగా గాని లేదా ఆయన కంపెనీలకు చెందిన సీనియర్ వ్యక్తి గాని, అధికార ప్రతినిధివర్గంతో కాకుండా, వ్యక్తిగత హోదాలో ప్రధానితో పాటు వెళ్లి, ఆయన కార్యక్రలాపాలపై ప్రభావం చూపుతున్నట్లు కూడా చెబుతున్నారు. అందుకనే ఈ నివేదిక రాజకీయంగా సహితం కలకలం రేపుతున్నది.భారత దేశానికి వివిధ మౌలిక ప్రాజెక్టులకు పెద్ద ఎత్తున పెట్టుబడులు సమకూర్చిన అదానీని విదేశీ కుట్రలలో భాగంగా అపఖ్యాతిపాలు చేస్తున్నట్లు సోషల్ మీడియాలో విశేషమైన సానుభూతి కురిపిస్తున్నారు. నిజమే కావచ్చు. భారత్‌లో, ఆసియాలో అతిపెద్ద సంపన్నుడు, ప్రపంచంలో మూడో పెద్ద సంపన్నుడు మన పారిశ్రామికవేత్త కావడం మనకు గర్వకారణమే. ఆ సంపద అంతా సక్రమంగా సమకూర్చుకొని ఉంటె, ఆమేరకు ప్రభుత్వానికి ఎందుకని పన్నులు చెల్లించడంలేదు? అనే సందేహం వస్తుంది. ప్రపంచంలో మూడో పెద్ద సంపన్నుడైన, దేశంలో అత్యధికంగా పన్నులు చెల్లించే తొలి 15 మందిలో కూడా లేరే? హిండెన్‌బర్గ్ ఆరోపించినట్లు అకౌంటింగ్ మాయాజాలంతో సంపదను పెంచుకున్నారా? తెలియాల్సి ఉంది. పైగా, ప్రభుత్వం ఆయన కోసం అనేక సమయాలలో నిబంధనలను అడ్డదిడ్డంగా మార్చివేయడం కూడా ఈ సందర్భంగా పరిగణనలోకి తీసుకోవలసి ఉంది. ఉదాహరణకు మూడేళ్ళ క్రితం దేశంలో 8 విమానాశ్రయాలను ప్రైవేటీకరణ చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినప్పుడు నీతి ఆయోగ్, ఆర్థిక మంత్రిత్వ శాఖ రూపొందించిన నిబంధనలను అతిక్రమించి, వాటిలో ఆరు విమానాశ్రయాలను ఏ విధంగా ధారాదత్తం చేశారు?పారిశ్రామిక వేత్తలు ఈ విధంగా లక్షల కోట్ల రూపాయలలో అక్రమాలకు ఒంటరిగా పాల్పడలేరు. రాజకీయ నాయకుల ప్రత్యక్ష ప్రమేయం తప్పదు. బలమైన రాజకీయ నాయకత్వం అండదండలు ఉన్నవారు చట్టాలకు అతీతంగా మనుగడ సాగింపగలుగుతున్నారు. మన దేశంలో కేవలం సత్యం రామలింగరాజు మాత్రమే ఇటువంటి ఆరోపణలపై ఆరేళ్ల పాటు జైలులో గడపవలసి రావడమే కాకుండా, తన కంపెనీని కూడా పోగొట్టుకున్నారు. అయితే, ఈ సందర్భంగా రామలింగరాజు ఓ బలమైన రాజకీయ నాయకుడిని ధిక్కరించి అతని వత్తిడులకు లెక్కచేయలేని పక్షంలో చట్టంముందు దోషిగా నిలబడవలసి రావడం బహిరంగ రహస్యమే..మార్కెట్ కథనాల ప్రకారం ముకేశ్ అంబానీ సహితం అదానీ మార్గంలోనే భారీ రుణాలను సమకూర్చుకున్నట్లు తెలుస్తున్నది.

# వైసీపీలో అలజడి ఎందుకు...



విజయవాడ, ఫిబ్రవరి 6,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఏ ఎమ్మెల్యే ఎప్పుడు వివాదాస్పద కామెంట్లు చేస్తారో తెలియని పరిస్థితి ఏర్పడింది, ఒకే జిల్లా నుంచి ముగ్గురు మ్మెల్యేలు తిరుగుబాటు చేశారు. ఇద్దరిపై వైఎస్ఆర్‌సీపీ ఆశలు వదిలేసుకోగా.. మరో ఎమ్మెల్యే ప్రభుత్వంపై ఉద్దేశపూర్వకంగా కామెంట్లు చేస్తున్నారు. ఇతర జిల్లాల నుంచి కూడా అలాంటి వారు బయటకు వస్తారని ప్రచారం జరుగుతోంది. ఎన్నికలకు ఇంకా ఏడాదిపైగా సమయం ఉండటంతో ఒక్కొక్కరుగా బయటకు వస్తారని అంటున్నారు. కారణం ఏదైనా వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యేల్లో తమ పార్టీ పెద్దలపై తీవ్ర అసంతృప్తి ఉందనేది మాత్రం ఆ పార్టీలో ఎక్కువగా వినిపించే అంశం దానికి అనేక కారణాలు ఉన్నాయి. వైఎస్ఆర్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యేలకు ప్రాధాన్యం తగ్గిపోయింది. దీనికి కారణం విధానపరంగా తీసుకున్న నిర్ణయాలే అనుకోవచ్చు. ప్రతి యాభై ఇళ్లకు వాలంటీర్లను పెట్టారు. అలాగే ప్రతి రెండు వేల మంది జనాభాకు ఓ గ్రామ సచివాలయం పెట్టారు. ఏ సమస్య ఉన్నా వాలంటీర్ నే సంప్రదిస్తున్నారు. పథకాలు ఇవ్వాలన్నా.. తీసేయాలన్న వాలంటీర్ చేతిలోనే పెట్టారు. దీనిపై పలుమార్లు ఎమ్మెల్యేలు అసంతృప్తి కూడా వ్యక్తం చేశారు. వాలంటీర్లకు ఉన్నంత గౌరవం కూడా లేదని బహిరంగంగానే చెప్పారు. అదే సమయంలో సీఎం జగన్ అపాయింట్‌మెంట్ పొందలేని వారు కూడా చాలా మంది ఉన్నారు. ఏదో ఓ సందర్భంలో కలవడం తప్ప... నియోజకవర్గ సమస్యలు చెప్పుకుందామనుకుంటే సమయం దొరికిన వారు చాలా తక్కువ. ఈ కారణంగా కూడా ఎమ్మెల్యేలకు హైకమాండ్‌కు మధ్య గ్యాప్ పెరిగిపోయిందన్న వాదన వినిపిస్తోంది.జిల్లాల్లో ఆధిపత్యం కోసం నేతలు చేసిన పోరాటం కూడా ఓ రకంగా వైఎస్ఆర్‌సీపికి ఇబ్బందికరంగా మారాయి. ఈ సమస్యలను సమర్థంగా డీల్ చేయకపోవడం.. ఓ వర్గానికి హైకమాండ్ మద్దతు ప్రకటించినట్లుగా వ్యవహరించడంతోనే సమస్య వచ్చిందని భావిస్తున్నారు. కోటంరెడ్డి ఇష్యూనే తీసుకుంటే.. ఆయన అసంతృప్తికి ప్రధాన కారణం ఆధిపత్య పోరాటమే. అదే సమయంలో ఆయనపై అనుమానం తెచ్చుకుని నిఘా పెట్టడంతో పరిస్థితి చేయి దాటిపోయింది. అసలు కోటంరెడ్డి పార్టీని ధిక్కరిస్తారని వైసీపీ నేతలే అనుకోలేదు. కానీ అలాంటి పరిస్థితులు వైఎస్ఆర్‌సీపీ హైకమాండ్ సృష్టించడం వల్లే వచ్చాయని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. మరో వైపు సీఎం జగన్ సొంత పార్టీ నేతల కన్నా... పొలిటికల్ స్ట్రాటజీ టీమ్ ఐ ప్యాక్ బృందాలనే ఎక్కువగా నమ్ముతారు. వారు ఇచ్చే సర్వేలు.. రిపోర్టులనే హైలెట్ చేసి.. ఎమ్మెల్యేలకు క్లాస్ పీకుతూంటారు. ఇది చాలా మంది సీనియర్ ఎమ్మెల్యేలకు కష్టంగా ఉంది. వచ్చే ఎన్నికల్లో తమకు సీటు ఇవ్వాలా వద్దా అనేది ఐప్యాక్ డిసైడ్ చేస్తుందని చెప్పడం కూడా చాలా మందిలో అభద్రతా భావాన్ని కల్పించింది. గత ఎన్నికల్లో విపరీతంగా ఖర్చు పెట్టుకుని గెలిచామని.. కనీసం చేస్తున్న పనులకు బిల్లులకు కూడా ఇప్పించుకోలేని పరిస్థితి ఉన్నా... పార్టీ కోసం పని చేస్తున్నామని..అయినా గుర్తించడం లేదన్న భావనలో ఎక్కువ మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ కారణంగా హైకమాండ్‌పై అసంతృప్తి పెరుగుతోందని చెబుతున్నారు. కారణం ఏదైనా వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వ విధానాలు.. పార్టీ నేతలు, క్యాడర్ పట్ల అధికార పార్టీ పెద్దలు వ్యవహరించిన తీరు .. పార్టీలో ఈ పరిస్థితులు ఏర్పడటానికి కారణం అని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ పరిస్థితులు మారితేనే.. .అలజడి తగ్గుతుందనే వారు కూడా ఉన్నారు.

# దుర్గగుడిలో ఏం జరుగుతోంది...



విజయవాడ, ఫిబ్రవరి 6, బెజవాడ దుర్గమ్మ.. ఈ పేరు చెబితే చాలు ఆధ్యాత్మికత ఉట్టిపడుతుంది. అదే అదే సమయంలో రాజకీయం కూడా హాట్ గా ఉంటుంది. మాజీ మంత్రి, ప్రస్తుత మంత్రి మధ్య విభేదాలతో, ఈవో సెలవు పై వెళ్లాల్సి వచ్చిందనే ప్రచారం హాట్ టాపిక్ గా మారింది.బెజవాడ దుర్గమ్మ ఆలయంలో రాజకీయంపై పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. దుర్గమ్మ ఆలయానికి భక్తి భావంతో వచ్చే భక్తులకు సదుపాయాలు కల్పించి, ఆలయం అభివృద్ధి పని చేసిన ఆలయ అధికారులు, సిబ్బంది,రాజకీయ జోక్యంతో పని చేయాల్సిన వస్తోంది. ఇప్పటికే పలు విధాల ఆరోపణలు వ్యక్తం అయిన క్రమంలో తాజాగా ఆలయ కార్యనిర్వాహణాధికారిణి ధర్భమల్ల భ్రమరాంబ సెలవుపై వెళ్ళటం చర్చకు దారితీసింది.ప్రస్తుతం ఇంద్రకీలాద్రిపై ప్రస్తుత దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, ఇదే శాఖకు సేవలు అందించిన మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు మధ్య విభేదాల కారణంగా అభివృద్ధి జరగటం లేదనే ప్రచారం ఉంది. అంతే కాదు అధికారులపై ఒత్తిడి పెరిగిపోవటంతో, పని చేయలేని పరిస్థితులు ఉన్నాయనే ప్రచారం జరుగుతోంది. ఇటీవలే దుర్గగుడి ఈవో కు హైకోర్టు నుంచి నోటీసులు వచ్చాయి. కరోనా సమయంలో తొలగించిన ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని న్యాయస్థానం ఆదేశించింది. అయితే ఈ వ్యవహారం పైనే ప్రస్తుత మంత్రి, మాజీ మంత్రి మధ్య విభేదాలు వచ్చాయని తెలుస్తోంది. కోర్టు ఆదేశాలతో వచ్చిన వారిని తిరిగి తీసుకోవాలని మాజీ మంత్రి వెలంపల్లి ఒత్తిడి తీసుకువస్తుండగా, కోర్టు ఆదేశాల పై అప్పీలుకు వెళ్ళే విషయాన్ని పరిశీలించాలని మంత్రి కొట్టు అధికారులను ఆదేశించారని అంటున్నారు. దీంతో ఏం చేయాలో తెలియని పరిస్థితుల్లో దుర్గ గుడి ఆలయ ఈవో సెలవులకు దరఖాస్తు చేసుకొని వెళ్లారని ప్రచారం జరుగుతోంది. మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. ఆయన నియోజకవర్గం పరిధిలోనే దుర్గమ్మ ఆలయం ఉంది. దీంతో ఆయన స్థానికంగా తన పలుకుబడిని ఉపయోగించి, సీఎం కార్యాలయంలో పరిచయాలు కేంద్రంగా చేసుకొని దుర్గగుడిపై చక్రం తిప్పుతున్నారని, ప్రస్తుత మంత్రి కొట్టు సత్యనారాయణ వర్గం గుర్రుగా ఉంది. దేవాదాయ శాఖలో పని చేసిన వెలంపల్లి, ఆ శాఖ పై పట్టు నిలుపుకునేందుకు ప్రయత్నించటం, ప్రస్తుత మంత్రిగా ఉన్న కొట్టు సత్యనారాయణను ఇరకాటంలోకి నెట్టే విధంగా ప్రతి విషయంలోనూ వెలంపల్లి జోక్యం చేసుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నారనే ప్రచారం ఉంది. దీంతో దుర్గమ్మ ఆలయంలో ఇరువురు నేతల మధ్య సిబ్బంది, అధికారులు నలిగిపోతున్నారని తెలుస్తోంది. ప్రస్తుత మంత్రి కొట్టు సత్యానారాయణ దుర్గగుడికి చెందిన కాటేజీలోనే క్యాంప్ కార్యాలయం నిర్వహిస్తున్నారు. అక్కడే గతంలో మంత్రిగా వెలంపల్లి కూడా విదులు నిర్వర్తించారు. అయితే స్థానిక శాసనసభ్యుడిగా దుర్గగుడి కాటేజిలోనే తన కార్యాలయం పని చేయాలని వెలంపల్లి చేసిన ప్రయత్నాలకు, అధికారులు అనుమతించలేదు. దీంతో అప్పటి నుంచి వెలంపల్లి , కొట్టు సత్యనారాయణ మధ్య విభేదాలు కొనసాగుతున్నాయి.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఈ వ్యవహారం హాట్ టాపిక్ అవుతోంది. ప్రస్తుత మంత్రి కొట్టు సత్యనారాయణని కాదని, అదే శాఖకు గతంలో మంత్రిగా చేసిన వెలంపల్లి శ్రీనివాసరావు ఇష్టానుసారంగా వ్యవహరించటంపై కూడ పార్టీ నేతలు అసహనం వ్యక్తం చేస్తున్నారని స్థానికులు అంటున్నారు. అయితే వెలంపల్లి ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడిగా కొనసాగుతుండటంతో, జిల్లాలోని మిగిలిన శాసన సభ్యులు సైలెంట్ గా ఉండాల్సిన పరిస్థితి తలెత్తింది. ఈ విషయాన్ని మంత్రి కొట్టు? సత్యనారాయణ పార్టీ పెద్దలకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది.

# తెరపైకి డైవర్షన్ పాలిటిక్స్

గుంటూరు, ఫిబ్రవరి 6, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి కొడాలి నాని ఎన్టీఆర్ మరణంపై చేసిన కామెంట్స్ ఇప్పుడు తెలుగు రాష్ట్రాలలో చర్చకు దారితీశాయి. ఎన్టీఆర్ మరణంపై అనుమానాలు ఉన్నాయని, చనిపోయిన తరువాత ఆయనకు పోస్ట్ మార్టం కూడా చేయకుండానే ఖననం చేశారని కొడాలి నాని కామెంట్స్ చేశారు. అంతే కాదు ఈ వ్యవహారంపై ప్రధాని మోదీతో పాటు, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావును కలసి ఫిర్యాదు చేస్తానని కొడాలి నాని వ్యాఖ్యానించారు. దీంతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఈ వ్యవహారం చర్చకు దారితీసింది. అయితే ఇప్పుడే ఈ వ్యవహారంపై కొడాలి నాని ఎందుకు అంతలా కామెంట్స్ చేశారనే అంశంపై అందరిలో చర్చ మొదలైంది. దీని వెనుక ఉన్న కారణాలు చర్చకు దారితీస్తోంది. ఎన్టీఆర్ మరణంపై సీబీఐ విచారణ చేయించాలని నాని డిమాండ్ అమలులోకి వచ్చే పరిస్థితులు ఉన్నాయా అనే అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రిగా పని చేసిన నందమూరి తారక రామారావు మరణించి ఇప్పటికే మూడు దశాబ్దాలు అవుతోంది. ఇప్పుడు ఆయన మరణంపై విచారణ చేయిస్తే ఆధారాలు దొరుకుతాయా? అనుమానాలను మాత్రమే కేంద్రంగా చేసుకొని , ఇప్పుడున్న పాలకులు సీబీఐ విచారణకు అంగీకరించే పరిస్థితులు ఉన్నాయా అనే సందేహాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. అంతే కాదు నందమూరి తారక రామారావు వారసులు, కుటుంబ సభ్యులు ఉన్నారు. ఆయన కుటుంబం నుంచి ఎటువంటి ప్రమేయం లేకుండా కేవలం బయట వ్యక్తులు చేసే ఆరోపణలపై ప్రభుత్వాలు స్పందించే ఛాన్స్ లేదనే వాదన వినిపిస్తోంది. మాజీ మంత్రి కొడాలి నాని వైసీపీ ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వంపై కాని, జగన్ పై కాని ఆరోపణలు చేస్తే , ప్రతిపక్షాలకు కౌంటర్ ఇచ్చే వ్యక్తుల్లో టాప్ 2లో కొడాలి నాని ఒకరు. ఆయన మాట్లాడే మాటలు సంచలనంగా మారుతుండటం, రాజకీయాల్లో చర్చకు దారితీసే పరిస్థితులు నెలకొంటున్నాయి. ఇదే పరిస్థితులు ఇప్పుడు, నందమూరి తారక రామారావు మరణంపై నాని సంచలన వ్యాఖ్యలు చేయటం, వివేకా హత్య కేసును కేంద్రంగా చేసుకొని జరిగిందనే ప్రచారం పొలిటికల్ సెక్టార్ లో నడుస్తోంది. జగన్ పై ప్రతిపక్షాలు విమర్శలు చేయటం, అందులో వివేకా హత్య కేసు విషయంలో అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న నేపథ్యంలో కొడాలి నాని ఎంట్రీ ఇచ్చి, విషయాన్ని పొలిటికల్ గా డైవర్ట్ చేసే పనేనని ప్రతిపక్ష నాయకులు అంటున్నారు. ప్రస్తుతం అధికార పక్షానికి వివేకా వ్యవహారం అత్యంత కీలకంగా మారింది. ఇదే సమయంలో నెల్లూరు రాజకీయాలు, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ట్యాపింగ్ వ్యవహారం వైసీపీకి తలనొప్పిగా మారాయి. వీటన్నింటి నుంచి డైవర్ట్ చేసే పనిలో భాగంగానే ఎన్టీఆర్ మరణ వ్యవహారం తెర మీదకు తెచ్చారా అనే ప్రచారం కూడా లేకపోలేదు.

# రుషికొండ పచ్చ దనం అంతా మాయేనా..

విశాఖపట్టణం, ఫిబ్రవరి 6,రుషికొండ అంతా పచ్చగా కనిపించేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. తవ్వేసిన చోట మొత్తం తవ్వినట్లుగా కనిపించకుండా గ్రీన్ కార్పెట్‌ను అధికారులు రాత్రికి రాత్రి పరిచేశారు. గతంలో తవ్విన చోట.. తవ్వినట్లుగా స్పష్టంగా కనిపించేది. కానీ ఈ గ్రీన్ కార్పెట్ ను పరవడంవల్ల దూరం నుంచి చూసిన వారికి కొండ అంతా పచ్చగా కనిపిస్తోంది. అయితే ఇలా ఎందుకు చేశారన్న దానిపై అధికారవర్గాలు ఎలాంటి ప్రకటన చేయలేదు. తవ్వేసిన కొండ ను గ్రీన్ కార్పెట్‌తో కవర్ చేయడంపై సోషల్ మీడియాలో రకరకాల కామెంట్లు వినిపిస్తున్నాయి. రుషికొండపై గతంలో ఉన్న రిసార్టును కూలగొట్టి కొండను తవ్వేసి కొత్త నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ నిర్మాణాలు సీఎం క్యాంప్ ఆఫీస్ అన్న ప్రచారం జరుగుతోంది. అవి సీఎం క్యాంప్ ఆఫీస్ కార్యాలయాలు అయితే తప్పేంటి అని బొత్స సత్యనారాయణ కూడా ఓ సారి ప్రకటించడంతో వాటి నిర్మాణం అందుకే అనుకుంటున్నారు. అయితే కొండను తవ్వేయడం నిబంధనలకు విరుద్ధమని.. అనుమతించిన దాని కన్నా ఎక్కువ తవ్వేశారని హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. విచారణ జరిపిన హైకోర్టు ఐదుగురు కేంద్ర పర్యావరణ శాఖ అధికారులతో కమిటీని నియమించాలని ఆదేశించింది. సమగ్ర సర్వేకు నియమించే బృందంలో ఐదుగురు సభ్యులను నియమించాలని కేంద్ర పర్యావరణ, అటవీశాఖకు ఏపీ హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. అక్రమ తవ్వకాలను నిగ్గు తేల్చేందుకు సమగ్ర సర్వే చేయాలని హైకోర్టు ఆదేశించింది. అయితే హైకోర్టు ఆదేశాల మేరకు హైకోర్టుకు నివేదిక సమర్పించిందో లేదో స్పష్టత లేదు. కానీ రుషికొండకు గ్రీన్ మ్యాట్ కప్పడంతో రాజకీయంగా విమర్శలు వస్తున్నాయి. రుషికొండ తవ్వకాల విషయంలో ఏపీలో విపక్షాలు మొదటి నుంచి తీవ్ర ఆరోపణలు చేస్తున్నాయి. పర్యావరణ విధ్వంసానికి పాల్పడుతున్నారని.. అనేక వీడియోలు విడుదల చేశారు. విమానంలో నుంచి వెళ్తున్న సమయంలో... తీసిన రుషికొండ ఫోటోలు పలుమార్లు వైరల్ అయ్యాయి. ఆ ఫోటోల్లో.. రుషికొండ చుట్టూ తవ్వేసినట్లుగా స్పష్టంగా కనిపిస్తోంది. ఇప్పుడు ఆ గ్రీన్ మ్యాచ్ ను పెట్టడం వల్ల ఇక అంతాపచ్చగానే కనిపిస్తుందని.. ఎంత మేర తవ్వారో తెలియకుండా ఉంటుందని అందుకే అలా చేస్తున్నారన్న వాదన వినిపిస్తోంది.మరో వైపు రుషికొండపై సర్వే చేయడానికి హైకోర్టు ఆదేశాలతో నియమితులైన కమిటీ పర్యటిస్తుందని.. అందుకే వారికిపెద్దగా కనిపించకుండా ఈ ఏర్పాటు చేస్తున్నారన్న వాదన ఉంది. అయితే పైపైన అధికారులు చూడరని ఎంత మేర తవ్వారో సర్వే కూడా చేస్తారని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం నిర్మాణ కార్యకలాపాలు జోరుగా సాగుతున్నందున.. తవ్వేసిన ప్రాంతం నుంచి దుమ్ము విపరీతంగా లేస్తుందని.. అలా లేవకుండా.. గ్రీన్ మ్యాట్స్ ఏర్పాట్లు చేసి ఉంటారని మరికొంత మంది అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# కలకలం రేపుతున్న దస్తగిరి స్టేట్ మెంట్

కడప, ఫిబ్రవరి 6, వివేకా హత్య కేసులో సీబీఐ విచారణ కొనసాగుతోంది. ఈ కేసులో అప్రూవర్ గా మారిన వివేకా డ్రైవర్ దస్తగిరి... తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. వివేకా హత్య కేసులో నిజాలేంటో త్వరలో తెలుస్తాయని దస్తగిరి అన్నారు. హైదరాబాద్‌కు కేసు బదిలీ అవ్వడం మంచిదే అన్నారు. ఈ నెల 10న హైదరాబాద్ సీబీఐ కోర్టుకు హాజరు కావాలని నోటీసులు అందుకున్నట్లు ఆయన తెలిపారు. సీబీఐ అధికారులు పక్కా సమాచారంతో ఈ కేసులో సంబంధం ఉన్న వారిని విచారణకు పిలుస్తున్నారన్నారు. అందులో భాగంగానే వైసీపీ ఎంపీ అవినాష్ రెడ్డిని కూడా విచారణకు పిలిచారన్నారు. ఈ కేసులో ఎవరి పాత్ర ఏంటో సీబీఐ అధికారులు త్వరలోనే వెల్లడిస్తారని నమ్ముతున్నట్లు దస్తగిరి ఆదివారం అన్నారు. వివేకా హత్యకేసులో త్వరలో నిజాలు తెలనున్నాయని, వాస్తవాలు బయటపడే రోజు దగ్గర పడిందని దస్తగిరి అన్నారు. ఇప్పటి వరకూ దస్తగిరి చెప్పింది అబద్ధమని అన్నారని, ఇకపై తాను చెప్పిన నిజాలు ఏంటో ప్రజలకు తెలుస్తాయన్నారు. ఆంధ్రప్రదేశ్ లో విచారణకు సీఎం జగన్ సహకరించి ఉంటే 10 రోజుల్లో కేసు విచారణ పూర్తి అయ్యేదన్నారు. తెలంగాణకు వివేకా హత్య కేసు బదిలీ అవ్వడం మంచిదేనన్నారు.వైఎస్ వివేకా హత్య కేసులో సీబీఐ అధికారులు కడప సెంట్రల్ జైల్ గెస్ట్ హౌస్‌లో ఆరున్నర గంటల పాటు ఇద్దర్ని ఇటీవల ప్రశ్నించారు. సీఎం జగన్ ఓఎస్డీగా పని చేస్తున్న కృష్ణమోహన్ రెడ్డి, అలాగే తాడేపల్లిలో సీఎం క్యాంప్ ఆఫీసులో పని చేసే నవీన్ అనే వ్యక్తిని విచారణకు పిలిచింది సీబీఐ. ముందుగా కృష్ణమోహన్ రెడ్డి సీబీఐ ఎదుట హాజరయ్యారు. నవీన్ విచారణకు వచ్చినట్లుగా స్పష్టత లేదు కానీ.. ఆయన సెంట్రల్ జైలుకు వచ్చారని..ఆయనను కూడా రహస్యంగా సీబీఐ ప్రశ్నించిందని చెబుతున్నారు. దీనిపై స్పష్టత రావాల్సి ఉంది. సెంట్రల్ జైల్ గెస్ట్ హౌస్ లో భారీ భద్రత నడుమ విచారణ జరిగింది. కృష్ణమోహన్ రెడ్డితో పాటు కడప సెంట్రల్ జైల్లో ఇప్పటికే రిమాండ్ లో ఉన్న దేవిరెడ్డి శంకర్ రెడ్డి, యాదాటి సునీల్, ఉమా శంకర్ రెడ్డి లను సీబీఐ విచారించే అవకాశం ఉంది. వైఎస్ వివేకా హత్య జరిగిన రోజు.. ఎంపీ అవినాశ్ రెడ్డి కాల్ డేటాను సీబీఐ పరిశీలించినట్లుగా తెలుస్తోంది. ఇటీవల అవినాష్ రెడ్డిని సీబీఐ అధికారులు ప్రశ్నించారు. ఆ తర్వాత విచారణలో వెల్లడైన అంశాలను బట్టి నవీన్ , కృష్ణమోహన్ రెడ్డిలకు నోటీసులను సీబీఐ జారీ చేసింది. వైఎస్ జగన్మోహన్ రెడ్డి సతీమణి భారతి ఫోన్లను నవీన్ అటెండ్ చేస్తుంటారని చెబుతున్నారు. గతం నుంచి జగన్ వద్ద పనిచేస్తున్న కృష్ణమోహన్ రెడ్డికి వైఎస్ఆర్పీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఓఎస్డీగా నియమించారు. వీరిద్దరిని ఆరు గంటల పాటు ప్రశ్నించడంతో తర్వాత సీబీఐ ఎలాంటి అడుగు వేయబోతోందోనన్న ఆసక్తి మొదలైంది.

# హరిరామజోగయ్య వర్సెస్ అమర్ నాథ్

కాకినాడ, ఫిబ్రవరి 6,: కాపు ఉద్యమనేత హరిరామజోగయ్య, మంత్రి గుడివాడ అమర్నాథ్ కు లేఖల వార్ నడుస్తోంది. ఇరువురు నేతలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారు. తాజాగా హరిరామజోగయ్య గుడివాడ అమర్నాథ్ కు లేఖ రాశారు. ఈ లేఖలో మంత్రిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నువ్వు రాజకీయాల్లో బచ్చావి, పైకి రావాల్సిన వాడివి అంటూ లేఖలో రాశారు. సాధారణ మంత్రి పదవికి అమ్ముడు పోయి కాపుల భవిష్యత్తు నాశనం చేయకు, అనవసరంగా పవన్ కల్యాణ్ పై బురద చల్లే ప్రయత్నం చేయకు, నీ మంచి కోరి చెబుతున్న అంటూ హరిరామజోగయ్య మంత్రి అమర్నాత్ కు హితవు పలికారు. హరిరామజోగయ్య లేఖకు మంత్రి అమర్నాథ్ కూడా అంతే స్థాయిలో సమాధానం ఇచ్చారు. పవన్ కల్యాణ్‌కు రాయాల్సిన లేఖ పొరపాటున తనకు రాశారేమో అంటూ మంత్రి కౌంటర్ ఇచ్చారు. కాపుల భవిష్యత్‌ను నాశనం చేయొద్దని చంద్రబాబుతో పొత్తుపెట్టుకుంటున్న పవన్‌కు చెప్పాలన్నారు. అయినా మీరు మానసికంగా బాగుండాలంటూ హరిరామజోగయ్యపై అమర్నాథ్ సెటైర్లు వేశారు. పవన్ టీడీపీ సీనియర్ కార్యకర్త పవన్ కల్యాణ్ పై మంత్రి అమర్నాథ్ విమర్శలు చేస్తూ... పవన్ టీడీపీ లో ఒక సీనియర్ కార్యకర్త మాత్రమే అన్నారు. పవన్, చంద్రబాబులు లోకేశ్ ను చెరో భుజంపై మోయడానికి సిద్ధమయ్యారన్నారు. కాపులను తాకట్టు పెట్టేందుకు పవన్ సిద్ధం అయ్యారని, వేపగుంట కాపు సామాజిక భవనం ప్రారంభోత్సవంలో పవన్ పై అమర్నాథ్ హాట్ కామెంట్స్ చేశారు. మంత్రి అమర్నాథ్ వ్యాఖ్యలపై జనసేన పార్టీ నేతలు కౌంటర్ ఇచ్చారు. కాపు భవనాల్లో సౌకర్యాలపై నిరసనలు వ్యక్తం చేశారు. మంత్రి అమర్నాథ్ జగన్మోహన్ రెడ్డికి బానిసగా మారారని ఎద్దేవా చేశారు జనసేన రాష్ట్ర నాయకుడు తమ్మిరెడ్డి శివశంకర్. గాలి ఊపులో మంత్రి అయిన అమర్నాథ్ కు విజ్ఞత, విచక్షణ లేవన్నారు. ప్రోటోకాల్ అంటే తెలియని వ్యక్తి మంత్రి అవ్వడం రాష్ట్ర ప్రజల దురదృష్టం అన్నారు. ఇప్పటికైనా పవన్ కల్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు మానుకోకపోతే భవిష్యత్ లో తీవ్ర పరిణామాలు ఎదుర్కొకతప్పదన్నారు. కాపు రిజర్వేషన్లపై మాజీ మంత్రి హరిరామ జోగయ్య ఇటీవల దీక్షకు పూనుకున్నారు. కాపులకు రిజర్వేషన్ల కల్పనే ఆయన కీలక డిమాండ్ చేశారు. అగ్రవర్ణాల్లో వీకర్స్ సెక్షన్ కింద కేంద్రం ఇచ్చిన 10 శాతం రిజర్వేషన్లలో 5 శాతం రిజర్వేషన్లు కాపులకు అమలు చేయాలని ఆయన సీఎం జగన్‌ను కోరారు. రాష్ట్ర శాసనసభ చేసిన తీర్మానం మేరకు కాపులకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. కాపులకు రిజర్వేషన్ అంశంపై తేల్చకపోతే ఆమరణ దీక్షకు దిగేందుకు సిద్ధమయ్యారు. కేంద్రం అగ్రవర్ణాల పేదలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించగా, వాటిలో 5 శాతం కాపులకు ఇవ్వడానికి టీడీపీ హయాంలో ప్రయత్నించారన్నారు. బిల్లు గవర్నర్ ఆమోదం పొందే సమయానికి వైసీపీ అధికారంలోకి రావడంతో కాపులకు 5 శాతం రిజర్వేషన్లు పెండింగ్ లో ఉన్నాయన్నారు.

# అనంత బ్రదర్స్ కు ఝలక్...

అనంతపురం, ఫిబ్రవరి 6, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు వచ్చే ఎన్నికల్లో ఖచ్చితమైన గెలుపును ఆశిస్తున్నారు. ప్రతి నియోజకవర్గంలో ఆయన ఆచితూచి వ్యవహరిస్తున్నారు. గెలిచే నేతలకే టిక్కెట్లు ఇవ్వాలని నిర్ణయించారు. ఏ నియోజకవర్గాన్ని ఆయన ఈసారి పోనీలే అని వదిలేసే పరిస్థితి కనిపించడం లేదు. అవసరమైతే ఇతర పార్టీల నుంచి బలమైన నేతలను తీసుకువచ్చి పోటీకి దింపాలని భావిస్తున్నారు. ప్రధానంగా రాయలసీమలో తెలుగుదేశం పార్టీకి గత ఎన్నికల్లో ఇబ్బందులు ఎదురయ్యాయి. పట్టున్న అనంతపురం జిల్లాలోనూ గత ఎన్నికల్లో కేవలం రెండు స్థానాల్లోనే టీడీపీ విజయం సాధించింది. అందుకే ప్రతి నియోజకవర్గంలో దఫాలుగా సర్వేలు చేసిన తర్వాతనే టిక్కెట్లు కేటాయించనున్నారు. అయితే అక్కడ పార్టీలో గ్రూపుల గోల హైకమాండ్ ను ఇబ్బంది పెడుతుంది. అక్కడ పార్టీ కార్యక్రమాల కోసం ప్రత్యేకంగా కమిటీని వేయాల్సి వచ్చింది. గత ఎన్నికల్లో జేసీ వర్గానికి చెందిన బండారు శ్రావణిని పోటీకి దింపారు. అయితే ఆమె వైసీపీ అభ్యర్థి జొన్నలగడ్డ పద్మావతి చేతిలో ఓటమి పాలయ్యారు. బండారు శ్రావణి జేసీ బ్రదర్స్ అనుచరురాలు. అందుకే గత ఎన్నికల్లో టిక్కెట్ లభించింది. అయితే ఈసారి ఆమెకు టిక్కెట్ ఇచ్చే అవకాశం లేదు. వైసీపీ నుంచి తిరిగి జొన్నలగడ్డ పద్మావతికే టిక్కెట్ దాదాపు ఖరారయిదంటున్నారు. జొన్నలగడ్డ పద్మావతి జగన్ చేయించిన సర్వేల్లో టాప్ టెన్ ఎమ్మెల్యేల్లో ఒకరుగా నిలిచారు. ఈసారి కూడా జొన్నలగడ్డ పద్మావతిని బండారు శ్రావణి ఎదుర్కొనే అవకాశం లేదన్నది చంద్రబాబుకు అందుతున్న నివేదికలద్వారా తెలుస్తోంది.అందుకే కాంగ్రెస్ పీసీసీ? అధ్యక్షుడుగా పనిచేసిన సాకే శైలజానాథ్ ను పార్టీలోకి తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తున్నారు.రాష్ట్రం విడిపోయి పదేళ్లు కావస్తుంది. ఇప్పటికీ కొన్ని పార్టీలు కోలుకోలేదు. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీకి ఏపీలో కనుచూపు మేరలో ఎటువంటి పురోగతి కన్పించడం లేదు. రాష్ట్రం ఇచ్చిన తెలంగాణలోనే ఆ పార్టీ అవస్థలు పడుతుండగా, ఏపీలో ఆ పార్టీ కోలుకోవడం కష్టంగానే చెప్పుకోవాలి. అందునా ఇటీవల గిడుగు రుద్రరాజును పార్టీ అధ్యక్షుడిగా నియమించారు. దీంతో ఉన్న కొద్ది మంది నేతలు తమ దారి తాము చూసుకుంటున్నారు. అందులో భాగంగా సాకే శైలజానాథ్ అయితే ఖచ్చితంగా గెలుస్తారన్న నమ్మకంతో చంద్రబాబు కూడా ఉన్నారు. ఆయనయితే గెలిచే అవకాశాలున్నాయని సర్వేల్లో కూడా తేలింది. సాకే శైలజానాథ్. అయినా కనుచూపు మేరలో గ్రోత్ లేదు భవిష్యత్ ఉంటుందన్న నమ్మకమూ లేదు. అందుకే శైలజానాథ్ కూడా టీడీపీలోకి వచ్చేందుకు సిద్ధమయినట్లు వార్తలు వస్తున్నాయి. జేసీ వర్గానికి కొంత ఇబ్బంది తప్పదు. శైలజానాథ్ అందరినీ కలుపుకుని వెళ్లే నేత అయినా బండారు శ్రావణిని పక్కన పెడితే జేసీ వర్గానికి కొంత ఇబ్బంది పెట్టినట్లే. శైలజానాథ్ కూడా జేసీకి అనుకూలుడైన నేత కావడంతో చంద్రబాబు ఆయనను ఎంపిక చేశారన్నది పార్టీ వర్గాల నుంచి వినిపిస్తున్నటాక్. మరి జేసీ వర్గాన్ని మరో ఆప్షన్ లేదు. టీడీపీలోనే కొనసాగాల్సిన పరిస్థితి. ముందు తమ నియోజకవర్గాల్లో బలపడేందుకు వారు ప్రయత్నించాల్సి ఉంటుంది. అందుకే చంద్రబాబు శైలజానాథ్ ను తీసుకు వచ్చి జేసీ వర్గానికి చెందిన బండారు శ్రావణికి చెక్ పెట్టాలన్న యోచనలో ఉన్నారు.

## కాసిపేటలో హాత్ సే హాత్ జోడో

కాసిపేట కాసిపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏఐసీసీ పిలుపు మేరకు హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రారంభ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద గల పార్టీ జెండాను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేముల కృష్ణ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మాట్లాడుతూ రాహుల్ గాంధీ గారు దేశాన్ని ఐక్యం చేయుటకు కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడో పాదయాత్ర ముగింపు సందర్భంగా దానిని కోనసాగింపు గా ఈ రోజు రాష్ట్రమంతా రాహుల్ గాంధీ గారి సందేశం గడప గడపకు ఇచ్చుటకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ రోజు దేశంలో విద్వేషం, విభజన ప్రజల మధ్య చిచ్చు రేపి అధికారం కోసం అడ్డదారులు తొక్కడం అంత్యంత హేయమైన చర్య అని, అలాగే రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర సమితి అవినీతి చేస్తూ కుటుంబ పాలన చేస్తూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ లో తెలంగాణ ఆకాంక్షలు నెరవేరకముందే జాతీయ పార్టీ పెట్టి మరోసారి సెంటిమెంట్ తో రాష్ట్ర ప్రజలను మోసం చేయాలని చూస్తుంది కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి ఈ సారి అధికారంలోకి తీసుకొని వచ్చి సోనియమ్మ రుణం తీర్చుకోవాలి అని కోరారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేముల కృష్ణ,మాజి అధ్యక్షుడు సిద్ధం తిరుపతి,యంపిటిసిలు పార్వతి మల్లేష్, మెరుగు పద్మశంకర్, ఆదివాసీ నాయకులు కనకరాజు,ఉప సర్పంచ్ కనుకుల రాకేష్, ఓరియంట్ కంపెనీ కాంట్రాక్టు కార్మికుల అధ్యక్షుడు అన్నం కుమార్,యస్ సి సెల్ అధ్యక్షుడు గోలేటి స్వామి, సీనియర్ నాయకులు ఏనుగు జనార్ధన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు షాకీర్,మైదం రమేష్,గాదం గట్టయ్య, జంగిలి రమేష్, మహేష్,వార్డు సభ్యులు కొత్త రమేష్,పంబాల తిరుపతి,మల్లెత్తుల రాజేశం , జయరాం, పుర్రె పోషం, విజయ్,ప్రేమ్ లు పాల్గొన్నారు

## నారా లోకేష్ పాదయాత్ర ప్రారంభం

చిత్తూరు సోమవారం ఉదయం మంగసముద్రం క్యాంప్ సైట్ నుంచి టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర ప్రారంభించారు. అంతకుముందు సెల్ఫీ విత్ లోకేష్ కార్యక్రమం జరిగింది. ప్రతీ రోజు సుమారుగా 1000 మందికి క్యాంప్ సైట్ వద్ద లోకేష్ సెల్ఫీలు ఇస్తున్నారు. ప్రతి రోజు తనని కలవడానికి వచ్చిన ప్రజలు, అభిమానులు, కార్యకర్తల్ని కలిసి సెల్ఫీలు దిగుతున్నారు..

### మైదంబండ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కమిటీ ఎన్నిక

కమాన్ పూర్ ముత్తారంమండలంలోని మైదంబండ గ్రామంలో ఏఐసీసీ కార్యదర్శి మాజీ మంత్రి వర్యులు మంథని శాసనసభ్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు నూతన కాంగ్రెస్ కమిటీని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ అధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా బుడిది శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పిట్టల రామస్వామి, ప్రధాన కార్యదర్శి పందుల భాస్కర్, కోశాధికారి పిల్లి మల్లేష్, యువజన కాంగ్రెస్ పార్టీ మండల

అధ్యక్షులు బియ్యని శివకుమార్ అధ్వర్యంలో యువజన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా గసిగంటి సాగర్, ఉపాధ్యక్షులు కలవేన కుమార్, ప్రధాన కార్యదర్శి కోంక్క విష్ణు,బిసి సెల్ అధ్యక్షుడిగా ఎర్రం సంతోష్, ఉపాధ్యక్షులు ఎర్రం సురేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఎడవేన సంపత్ అధ్వర్యంలో ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా బుడిది మహేష్, ఉపాధ్యక్షుడిగా దార శంకర్, ప్రధాన కార్యదర్శి కండె సదయ్య, కిసాన్ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు గోగు మల్లయ్య, ఉపాధ్యక్షులు పందుల సదానందం లను ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు వాజీద్ పాషా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బక్కతట్ల కుమార్ ముత్తారం మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ కోలా విజయ్ తదితరులు పాల్గొన్నారు

# బుగ్గ వంక ఇరువైపుల రక్షణ గోడ తక్షణం నిర్మించాలి

**సహాయ కార్యదర్శి మనోహర్ రెడ్డి,అంకుశం**



కడప ఫిబ్రవరి 6: బుగ్గ వంక డ్యాము నుండి చివరి పెన్నా నది వరకు ఇరువైపుల రక్షణ గోడ తక్షణం పూర్తిచేయాలని సిపిఐ టూ టౌన్ జోన్ ఆధ్వర్యంలో కడప కలెక్టరేట్ ఆఫీస్ లో స్పందన కార్యక్రమంలో వినతి పత్రం ఇచ్చారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొగ్గు వంక డ్యామ్ నుండి చివరి వరకు ఇరువైపుల రక్షణ గోడకై నిధులు మంజూరు చేసినప్పటికీ అరకొర పనులతో కడప నగరంలోని అల్మాస్పేట వరకు రక్షణ కూడా నిర్మించి వదిలేయడం జరిగిందని వారు అన్నారు అల్మాస్పేట నుండి సాయిపేట, రూకువారిపల్లి ,పాలంపల్లి, బోచంపల్లి మీదుగా వెళ్లే బుగ్గ వంక ఇరువైపులా రక్షణ గోడ నిర్మించకపోవడం బాధాకరమని వారు తెలియజేశారు. గతంలో వర్షాకాలంలో బొగ్గు వంక నీరు పారుదలతో అనేక ఇల్లు కోల్పోవడం మరియు భారీగా పంట నష్టం జరిగిందని వారు గుర్తు చేశారు. బొగ్గు వంక నీరు పారుదలతో అక్కడ ఉన్న పొలాలలో వర్ద నీరు వెళ్లి పంట పొలాలు నీళ్లతో మునిగి రైతులకు భారీ పంట నష్టం జరిగిందని వాళ్ళు తెలియజేశారు. అదేవిధంగా పాలంపల్లె నుండి వెళ్లడానికి రాకపోకలు కూడా చాలావరకు నీరుపారుదల వల్ల ఆగిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారని వారు తెలియజేశారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి అల్మాస్పేట నుండి చివరి పెన్నా నది వరకు రక్షణ కూడా తక్షణం నిర్మించి బుగ్గ వంక లో ఉన్న చెత్తను తొలగించి వెంటనే రక్షణ గోడ నిర్మాణం మొదలు పెట్టాలని వారు తెలియజేశారు. రక్షణ గోడ నిర్మించకపోతే సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ టూ టౌన్ జోన్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, భద్రయ్య, పకీరప్ప, మేకల జయన్న తదితరులు పాల్గొన్నారు

# గంజి కుంట ఫౌండేషన్ సేవలను స్ఫూర్తి గా తీసుకోవాలి

**మాజీ ఎంపీ బుట్టా రేణుక**



కడప ఏడు రోడ్లు ఫిబ్రవరి 6: గంజికుంట ఫౌండేషన్ సేవలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తి గా తీసుకోవాలని వైయస్ ఆర్ సిపి రాష్ట్ర ఉమెన్ వెల్ఫేర్ డెవలప్మెంట్ అధ్యక్షురాలు, మాజీ ఎంపీ బుట్టా రేణుక అన్నారు గత ఆదివారం నగరంలోని ఏడు రోడ్లు పాలెం పాపయ్య వీధిలో ఉన్న గంజి కుంట ఫౌండేషన్ కార్యాలయంలో ఆ సంస్థ ఏర్పాటు చేసిన గంజి కుంట బుక్ బ్యాంక్ ను సందర్శించి వీరతొగట క్షత్రియ చే రూపొందించిన క్యాలెండర్ ను ఆమె ఆవిష్కరించారు అనంతరం బుట్టా రేణుక మీడియాతో మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని, ప్రతి మనిషి పది మంది కి మేలు చేసినప్పుడే జీవితానికి సార్థకత ఉంటుందని చెప్పారు పేదవాడికి ఉపయోగ పడే ఫౌండేషన్ కు తమ సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు అనంతరం ఫౌండేషన్ చైర్మన్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ను వీవర్స్ డెవలప్మెంట్ కోసం 2015 లో ఏర్పాటు చేశామన్నారు గంజి కుంట బుక్ బ్యాంక్,మ్యాట్రిమని, హెల్పేజ్ లాంటి కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు ప్రతి సంవత్సరం సమాజం లోని చేనేత పేద ఇంజినీరింగ్ విద్యార్థులకు టెస్ట్ బుక్కులు ప్రతి సెమిస్టర్ కు అందజేయడం జరుగుతుందని తెలిపారు తమ జాతి మేలు కోసం నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు అనంతరం బుట్టా రేణుక దంపతులను ఫౌండేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమం లో బుట్టా రేణుక భర్త నీల కంఠం, ఫౌండేషన్ కార్యదర్శి గంజి కుంట గణేష్, సభ్యులు అంబటి కిరణ్మయి, డాక్టర్ తిరుమల రావు, ప్రభాకర్,అమర కుమార్, వంశీ కృష్ణ,తొగట వీర క్షత్రియ సంఘం ఉమ్మడి శెట్టి సుబ్రహ్మణ్యం, చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కోశాధికారి గునిశెట్టి సాయి కుమార్, బీసీ సంఘం ఈశ్వరయ్య, పద్మప్రియ చంద్రారెడ్డి, మురళి, వంశీ,శశి,శివ,పిఆర్టియు రామకృష్ణ,పుత్రా శివరామయ్య తదితరులు పాల్గొన్నారు

# జనం నోట అన్నమయ్య సంకీర్తనలు

**- కొత్తగా బాణీలు కట్టిన సంకీర్తనలు నాద నీరాజనం వేదికపై గానం**

**- ఎస్వీబీసీ తో పాటు అన్ని సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం**

**టీటీడీ ఈవో శ్రీ ఎ వి ధర్మారెడ్డి**





తిరుమల, ఫిబ్రవరి06 శ్రీ వేంకటేశ్వర స్వామి పై తాళ్ళపాక అన్నమాచార్యులు రచించిన సంకీర్తనల్లో జనబాహుళ్యంలో లేని వాటిని జనంనోట పలికించేందుకు విస్తృత ప్రచారం కల్పిస్తామని టీటీడీ ఈవో శ్రీ ఎవి ధర్మారెడ్డి చెప్పారు. ఇప్పటిదాకా బాణీలు లేని సంకీర్తనలను అర్థ, తాత్పర్యాలతో సహా జనంలోకి తీసుకుని వెళ్లేందుకు టీటీడీ నడుం బిగించిన సంగతి తెలిసిందే. ఈ విషయంపై ఈవో శ్రీ ధర్మారెడ్డి సోమవారం శ్రీ పద్మావతి విశ్రాంతి గృహంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్తగా 270 కీర్తనలను స్వరపరచిన గాయకుల చేత తిరుమల నాద నీరాజన వేదికపై ఆ సంకీర్తనలను గానం చేయించేందుకు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమం ఎస్వీబీసీ లో ప్రత్యక్ష ప్రసారం చేస్తామన్నారు. ఈ సంకీర్తనలన్నీ టీటీడీ వెబ్సైట్ తో పాటు అన్ని సామాజిక మాధ్యమాలు, యుట్యూబ్ లో అప్ లోడ్ చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. సంకీర్తన ప్రసారంతో పాటు టెక్స్ట్ కూడా డిస్ప్లే అయ్యే ఏర్పాటు చేస్తామని శ్రీ ధర్మారెడ్డి వివరించారు. రెండో విడతగా 340 సంకీర్తనలను స్వరపరచే ఏర్పాట్లు సిద్ధం చేశామని చెప్పారు. ఈ బాధ్యత తీసుకున్న స్వరకర్తలు వీలైనంత త్వరగా ఈ పని పూర్తి చేయాలని కోరారు. కొత్తగా స్వర పరచి రికార్డింగ్ చేసిన అన్నమాచార్య సంకీర్తనలను టీటీడీ ఆలయాలు, సమాచార కేంద్రాల్లో గాయకులతో పాడించడంతో పాటు, ఆసక్తి ఉన్న వారికి శిక్షణ ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తామని ఆయన తెలిపారు. అన్నమాచార్య సంకీర్తనలు అందరికీ అర్థమయ్యేలా జన బాహుళ్యంలోకి తీసుకుని వెళ్లేందుకు టీటీడీ చేస్తున్న కృషికి సహకారం అందించాలని కోరారు. ఎస్వీబీసీ ఛైర్మన్ శ్రీ సాయికృష్ణ యాచెంద్ర,జేఈవో శ్రీమతి సదా భార్గవి, అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు శ్రీ విభీషణ శర్మ తో పాటు పలువురు గాయకులు, స్వరకర్తలు పాల్గొన్నారు.

# గొప్ప స్ఫూర్తి ప్రదాత,ఆదర్శమూర్తి రమాబాయి అంబెడ్కర్

**-నేడు ఆమె జయంతి సందర్భంగా ఘన నివాళులు**

రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సతీమణి రమాబాయి అంబెడ్కర్. ఈమె ఫిబ్రవరి 7న,1898 లో జన్మించింది. మాత రమాబాయి ప్రపంచ మేధావిని తీర్చిదిద్ది దేశానికే దీపమయ్యారు. రమాభాయి బాబా సాహెబ్ ను గుర్తించినంతగా తన స్వంత జాతి ప్రజలు బాబా సాహెబ్ విజయాలకు కారణమైన రామబాయిని గుర్తించలేదనే చెప్పాలి. తన త్యాగాల పునాదుల మీద బాబా సాహెబ్ ని ఒక మేను పర్వతంగా తాను నిలబెట్టింది. డాక్టర్ అంబేద్కర్ గారి ఒకొక్క మెట్టు వెనుక రమాబాయి అమ్మ పంటి బిగువున బిగపట్టిన బాధ తాలూకు గాయలున్నాయి. బాబా సాహెబ్ ఇదంతా గుర్తించారు. ఆమెకు గుర్తుగా 1941 ఆయన వ్రాసిన 'థాట్స్ ఆన్ పాకిస్తాన్' పుస్తకాన్ని అంకితమిచ్చారు. అతి తొందరగా "నా "అనుకునే వారిని పోగొట్టుకున్న రమాబాయితో బాబా సాహెబ్ వివాహం 1906 లో బైకుల్లా మార్కెట్ లో జరిగింది అప్పుడు బాబా సాహెబ్ కి పద్నాలుగు ఏళ్ళు, రమాబాయికి తొమ్మిది ఏళ్ళు. అతి చిన్నవయసులోనే వివాహం జరగడం వలన రమాబాయి చదువుకు దూరం అయ్యింది. బాబా సాహెబ్ తనకు చదువు చెప్పేంచాలని ప్రయత్నం చేయడం జరిగింది, ఈ ప్రయత్నంలో ఆమె కొద్దిగా వార్త పత్రికల హెడ్ లైన్ లు చదవవలగడం నేర్చుకుంది. తన పెళ్లి తరువాత బాబా సాహెబ్ మెట్రిక్యులేషన్ పాస్ అయ్యారు. డాక్టర్ అంబేద్కర్ గారికి ఎల్లవేళలా తోడుంటూ ఎన్నో కష్టాలను ఓర్చుకుంటూ జీవనం సాగించడం జరిగింది. ఉన్నత చదువులకు బరోడా రాజు ప్రోద్భలం తో బాబా సాహెబ్ లండన్ వెళ్లడం జరిగింది. ఆ సమయంలో ఇంటి బాధ్యతలు రమాబాయి ఒక్కరే నెరవేర్చుకున్నారు. బాబా సాహెబ్ ఉన్నత చదువులకోసం తాను ఎన్నో బాధలను అనుభవించింది. ఇల్లు గడవని స్థితిలో రమాబాయి పిడకలు చేసి అమ్మేవారు ఆ డబ్బులతో ఇల్లు గడిచేలా చూడటమే కాకుండా అందులో కొంత డబ్బు డాక్టర్ అంబేద్కర్ కి పంపించేవారు. ఆమె జీవిత కాల కష్టమే ఈ రోజున రాజ్యాంగం ద్వారా హక్కులు అణగారిన వర్గాల ప్రజలు అనుభవిస్తున్నారని అనడంలో సందేహం లేదు. ఈ విషయాలు స్వయంగా డాక్టర్ అంబేద్కర్ గారు 3 ఫిబ్రవరి 1928 న బహిష్కృత భారత్ పక్ష పత్రికలో తన సంపాదకీయంలో రాశారు. ఒకొక్కరుగా తన బిడ్డలు రాలి పోతున్నా మొక్కవోని ధైర్యం రమాబాయి సొంతం, ఎంతటి బాధనైన తన గుండెల్లోనే దాచుకుని బాబా సాహెబ్ కి ధైర్యాన్నీ నూరిపోసేవారు. 1907 నుండి మొదలయిన బాబా సాహెబ్ చదువు ప్రస్థానం 1953 ఉస్మానియా యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ తో ముగిసింది. ఇవి సాధించటానికి వాళ్ళు ఇద్దరూ కారణమే, ఈ ప్రతీ చదువు వెనుక రమాబాయి త్యాగం ఉంది. బాబా సాహెబ్ లండన్ కి వెళ్తున్నపుడు రమాబాయి గర్భవతిగా ఉంది. రమాబాయి అమ్మ యొక్క కుమారుడు 'రమేష్' చనిపోయారు, 'గంగాదర్' చనిపోయారు, ఒక్కగానొక్క ఆడ కూతురు 'ఇందు' చనిపోయారు, చివరివారు బాబా సాహెబ్ కి అత్యంత ఇష్టుడు చిన్నవాడు అయినా 'రాజ్ రతన్' కూడా చనిపోయాడు, యశ్వంత్ అంబేద్కర్ ఒక్కరే మిగిలాడు. బాబా సాహెబ్ జీవితం అంటే పోరాటం ఆ పోరాటంలో తనతో పాటు రమాబాయి అమ్మకూడా తన వంతు పనిచేసింది.

# ఏయూ వీసీ ప్రొఫెసర్ ప్రసాదరెడ్డిని రీకాల్ చేయాలి

**విద్యార్థి యువజన అభ్యుదయ సంఘాల ఐక్యవేదిక డిమాండ్**

విశాఖపట్నం ఫిబ్రవరి 6 ఆంధ్రా యూనివర్శిటీ యాజమాన్యం చేస్తున్న అక్రమాలపై సీఎం జగన్ కు విద్యార్థి యువజన అభ్యుదయ సంఘాల ఐక్యవేదిక బహిరంగ లేఖ రాసింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్సన్ బాబు మాట్లాడుతూ ఏయూ వీసీ ప్రొఫెసర్ ప్రసాదరెడ్డిని రీకాల్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు వ్యక్తులకు ఏయూ భూములను కట్టబెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. కార్పొరేట్ విద్యా సంస్థల్లా.. ఫీజులు వసూలు చేస్తున్నారని, 24 కోర్సులను రద్దు చేశారని మండిపడ్డారు. రూసా నుంచి వచ్చిన రూ. 100 కోట్లు ఏమి చేశారని ప్రశ్నించారు. విద్యార్థులను భయంభ్రాంతులకు గురిచేసే విధానాలు అమలు చేస్తున్నారని దుయ్యబట్టారు.స్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎల్.జే నాయుడు మాట్లాడుతూ ఏయూలో నాన్ బోర్డర్స్గా ఉన్నవారంతా వైసీపీకి చెందిన వారేనని, వీసీ భవనంలో రియల్ ఎస్టేట్ లావాదేవీలు సాగుతున్నాయని అన్నారు. ఏయూని వైసీపీ కార్యాలయంగా మార్చేశారని విమర్శించారు. 40 శాతం ఫీజులు పెంచి సామాన్య విద్యార్థులపై భారం పెంచుతున్నారని, వీసి నిరంకుశ విధానలపై ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరవాలని ఎల్జే నాయుడు వ్యాఖ్యానించారు.

## వైసీపీ కీలక నేత వైబోగుల శ్రీనివాస్ రాజీనామా

అమరావతి/కాకినాడ వైసీపీలో గత నెలరోజులుగా జరుగుతున్న పరిణామాలు పార్టీ పెద్దలకు నిద్ర లేకుండా చేస్తున్నాయి. ఒకరి తర్వాత ఒకరు ఎమ్మెల్యేలు అసంతృప్తి గళం వినిపించడం.. మరోవైపు ద్వితియ శ్రేణి నేతలనుంచి ఎమ్మెల్యేలకు షాక్లు వస్తుండటంతో అసలు అధికార పార్టీలో ఏం జరుగుతోందో అధిష్టానానికి అర్థం కాని పరిస్థితి. నిన్న, మొన్నటి వరకు ఎమ్మెల్యేలు రెబల్స్గానే మారారు అనుకుంటే ఇప్పుడు ఏకంగా ఎమ్మెల్యేల రైట్ హ్యాండ్గా చెప్పుకునే ప్రధాన అనుచరులు, ఎంపీటీసీలు, సర్పంచ్లు రాజీనామా చేసేస్తున్నారు. ఇప్పటికే పలువురు నేతలు రాజీనామా చేసి పార్టీ నుంచి బయటికొచ్చేయగా.. తాజాగా కాకినాడకు చెందిన ఓ కీలక నేత వైసీపీకి రాజీనామా చేశారు. జగ్గంపేట వైసీపీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబుకు ముఖ్య అనుచరుడు షాకిచ్చారు. ఎమ్మెల్యేకు రైట్ హ్యాండ్గా, ప్రధాన అనుచరుడిగా ఉన్న వైబోగుల శ్రీనివాస్ వైసీపీకి రాజీనామా చేశారు. ఎమ్మెల్యే సొంత మండలమైన జగ్గంపేటలోనే టీడీపీ నేతలు జ్యోతుల నెహ్రూ జ్యోతుల నవీన్ కుమార్ సమక్షంలో పసుపు కండువా కప్పుకున్నారు. ఆయనతో పాటు పలువురు ద్వితియశ్రేణి వైసీపీ నేతలు టీడీపీ కండువా కప్పుకున్నారు. యాదవ సంఘం అంతా చంద్రబాబుకు ఉంటుందని శ్రీనివాస్ మీడియాకు వెల్లడించారు. అయితే నియోజకవర్గంలో శ్రీనివాస్ కీలకంగా వ్యవహరించేవారని.. చంటిబాబు గెలుపులో ప్రధాన పాత్ర పోషించారని స్థానిక నేతలు చెబుతున్నారు. నియోజకవర్గంలో కీలక నేత అయిన వైబోగుల పార్టీని వీడటం ఎమ్మెల్యేకు గట్టి షాకేనని.. రానున్న ఎన్నికల్లో ప్రభావమేంటో తెలుస్తుందని కొందరు నేతలు చెప్పుకుంటున్నారు. ఇదే కాకినాడలో గొల్లప్రోలు మండలం కొడవలిలో మాజీ ఎమ్మెల్యే వర్మ ఆధ్వర్యంలో భారీగానే చేరికలు జరిగాయి. సుమారుగా వైసీపీకి చెందిన 50 మంది ముఖ్య కార్యకర్తలు జలఖకి గుడ్ బై చెప్పి టీడీపీలో చేరారు.

## అంగలన్వాడి ల అందోళన

విశాఖపట్నం అంగన్వాడీలకు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని ఏపీ అంగన్వా డి వర్కర్స్ అండ్ వెల్ఫేర్ యూనియన్ డిమాండ్ చేసింది. తమ డిమాండ్ల సాధన కోసం విశాఖ నగరంలో జీవీఎంసీ ఎదురుగా గాంధీ విగ్రహం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు మాట్లాడుతూ అంగన్వాడీ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తుంచకుండా విపరీతమైన పని భారం మోపడం న్యాయం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో తమను ప్రభు త్వ ఉద్యోగులుగా గుర్తించా లని,సర్వీస్ లో ఉండి చనిపోయిన ఒకరికి ఉద్యోగం ఇప్పించాలనీ, రిటై ర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలనీ, గ్రాడ్యు టి కల్పించాలని, ఫేస్ యాప్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంతే కాకుం డా అంగన్వాడీలకు సీనియార్టీ బట్టి ప్రమోషన్ ఇవ్వాలనీ, సంక్షేమ పథకాలు అమలు చేయాలనీ కోరారు.

# మున్సిపల్ స్పందన కు 4 అర్జీలు

నంద్యాల :- వివిధ సమస్యల పరిష్కారం కోసం స్పందన ద్వారా ప్రజల నుంచి అందే వినతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సకాలంలో వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ వి. ఎస్ ఎన్. ఎమ్ మూర్తి . సిబ్బందిని ఆదేశించారు . పురపాలక సంఘం కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనలో పట్టణంలో ఉన్న ప్రజల నుంచి వివిధ సమస్యలపై ఆయన వినతులు స్వీకరించారు. వివిధ అంశాలపై 4.ఆర్జీలు అందాయని వి. ఎస్ ఎన్ ఎమ్ మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఈ రమణమూర్తి. ఆర్ ఓ వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## కడప ఉక్కు పై కేంద్ర వైఖరి స్పష్టం చేయాలి.కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం.

బద్వేలు     కేంద్ర బడ్జెట్ సమావేశాలలో కడప ఉక్కును కేంద్ర ప్రభుత్వం పూర్తిగా మరచిందని,రాష్ట్రానికి ప్రత్యేక హోదా,రాయలసీమకు ప్యాకేజీ వంటివి ఇవ్వకుండా అన్యాయం చేసిందని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) జిల్లా అధ్యక్ష కార్యదర్శి ముడియం.చిన్ని, వీరనాల.శివకుమార్ తెలిపారు.బద్వేలు లో స్థానిక పట్టణ కార్యాలయం నందు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గడిచిన ఇన్ని పార్లమెంటు సమావేశాలలో,బడ్జెట్ సమావేశాలలో ప్రత్యేక హోదా,కడప ఉక్కును,రాయలసీమకు ప్యాకేజీ వంటివి ఇస్తాదని ఎదురు చూసిన రాష్ట్ర ప్రజలకు ప్రతిసారీ నిర్లక్ష్యం చేస్తూ ఈ ప్రాంత ప్రజలను మోసం చేస్తూ వస్తున్నది అన్నారు.మొన్న జరిగిన బడ్జెట్ సమావేశాలలో కూడా కడప ఉక్కు కు ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు అంటే కడప ఉక్కు పై కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి కనబడుతున్నది అన్నారు.ఇప్పటికే రాయలసీమ ప్రాంతం కరువుతో అల్లాడుతున్నది అని ఒకవైపు నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించక వలసలు పోతున్నారని అన్నారు.ఇటువంటి పరిస్థితులలో వున్న ప్రాంతాన్ని కేంద్రం పూర్తిగా విస్మరించిందని అన్నారు.విభజన చట్టంలో స్పష్టంగా రాసుకున్న హోదా, కడప ఉక్కు,రాయలసీమకు ప్యాకేజీ రెండు అమలు కాలేదని అన్నారు.వీటి అమలు కోసం రాష్ట్రంలోని అధికార వైఎస్ఆర్సీపీ,ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీలు సైతం పార్లమెంటు లో కేంద్రం పై ఆశించిన రీతిలో పోరాడటం లేదు అన్నారు.వీరు రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని వీరి అవసరాల కోసం కేంద్రం వద్ద తాకట్టు పెడుతున్నారని అన్నారు.ఇప్పటికైనా అధికార,విపక్షాలు రెండు ఈ ప్రాంత హక్కు అయిన కడప ఉక్కు కోసం,హోదా కోసం కేంద్రం పై గళం విప్పాలని అన్నారు.కేంద్రం మెడలు వంచైనా కడప ఉక్కు,ప్రత్యేక హోదా సాధిద్దామని యువత పోరాటాలలో కలసి రావాలని పిలుపుని స్తున్నామని అన్నారు.సమావేశంలో బద్వేల్ ఆజఈఎ పట్టణ నాయకులు మస్తాన్ షరీఫ్,రామకృష్ణ,ఇమ్మనియెలు,రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్పీ స్పందన కార్యక్రమానికి సమస్యల వెల్లువ




స్పందన కార్యక్రమానికి 101 ఫిర్యాదులు .
స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి , పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ.



. కర్నూలు ఫిబ్రవరి 6:జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి స్పందన కార్యక్రమంకు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్పందన కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 101 ఫిర్యాదులు వచ్చాయి.వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...1) షాపుకు అడ్డంగా రేకులు, రాడ్లు పాతిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని మాధవరం గ్రామానికి చెందిన ఈడిగ సుజాత ఫిర్యాదు చేశారు. 2) భర్త హింసిస్తున్నాడని ఆమడగుంట్లకు చెందిన నాగేశ్వరమ్మ ఫిర్యాదు చేశారు. 3) మోసపూరితంగా ప్లాట్ ను తప్పుడు రిజిస్ట్రేషన్ చేసి మాపై దాడి చేసే ప్రయత్నం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కర్నూలు, స్వామి రెడ్డి నగర్ కు చెందిన లత ఫిర్యాదు చేశారు. 4) పెద్దల సమక్షంలో ఖాళీ గా ఉన్న స్థలం ను రస్తా కి వదలడం జరిగింది , అయితే ఒక వ్యక్తి ఆ రస్తా కి అడ్డుగా రాళ్లు వేయించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని న్యాయం చేయాలని కర్నూల్ మండలం, ఈ. తాండ్రపాడు గ్రామ వాసులైన బాధితులు 6 మంది ఫిర్యాదు చేశారు. 5) ఎండోమెంట్ డిపార్ట్మెంట్ నందు జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి ఒక వ్యక్తి పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకొని మోసం చేశాడని కర్నూల్ బాలాజీ నగర్ కు చెందిన అయ్యన్న ఫిర్యాదు చేశారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ హామీ ఇచ్చారు.ఈ స్పందన కార్యక్రమంలో సెబ్ అడిషనల్ ఎస్పీ శ్రీ కృష్ణ కాంత్ పటేల్ అడిషనల్ ఎస్పీ అడ్మిన్ డి. ప్రసాద్, డిఎస్పీ నాగభూషణం, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు పాల్గొన్నారు

# జిల్లా ఒలింపిక్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

క్రీడా సంఘాల ఐక్యతతో క్రీడాభివృద్ధికి కృషి చేద్దాం
ఛైర్మన్. కే ఈ ప్రభాకర్.

. కర్నూలు ఫిబ్రవరి06: కర్నూలు జిల్లాలోని క్రీడా సంఘాలు అన్ని కలిసి కట్టుగా ఐక్యతతో క్రీడాభివృద్ధికి పాటుపడాలని ఎమ్మెల్సీ, కర్నూలు జిల్లా ఒలంపిక్ సంఘం అడఖక్ కమిటీ చైర్మన్ కేఈ ప్రభాకర్ అన్నారు. ఆదివారం జిల్లా క్రీడా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా జనరల్ బాడీ సమావేశం, ఎన్నికలను నిర్వహించారు స్థానిక జిల్లా పరిషత్ సమీపంలో ఉన్న కే.ఈ ప్లాజాలో సమావేశం జరిగింది, కన్వీనర్ మల్లికార్జున్ రెడ్డి అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కే. యి ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతిభ గల యువ క్రీడాకారుల రాణింపు తో పాటు వారి సంక్షేమనికి క్రీడా సంఘాలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జాతీయ ఒలింపిక్ సంఘం అనుబంధం గా ఉన్న రాష్ట్ర ఒలింపిక్ సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో గత ఎడాది గా అడ్ హాక్ కమిటీ వేసిన రాష్ట్ర ఒలింపిక్ సంఘం , జిల్లాలో ఫిబ్రవరి 5 న ఎన్నికలకు ఆదేశాలు జారీచేసింది, ఈ ఎన్నికల కు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ పర్యవేక్షకులుగా శిక్షకుడు కాశీ రావు ను, ఆంధ్రప్రదేశ్ ఒలంపిక్ సంఘం నుండి కడప జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్షులు సమరనాద్ రెడ్డి, పర్యవేక్షకులుగా హాజరయ్యారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా అడ్వకేట్ ఎస్.ఏ సుభాని వ్యవహరించారు. ఈ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి , రాష్ట్ర ఒలింపిక్ సంఘం అనుమతించిన 24 క్రీడా సంఘాలకు ఎన్నిక జరిగింది ఈ ఎన్నిక లలో అధ్యక్షులు గా కె యి జగదీష్ కుమార్ , కార్యదర్శి గా జి. శ్రీనివాసులు, కోశాధికారి గా శ్రీధర్ లను ప్రకటించారు ఉపాధ్యక్షుడు గా ఎస్ వి గంగాధర్ గౌడ్ ,శోభన్ బాబు , రాజశేఖర్ , ఎస్ అహ్మద్ షరీఫ్ , సంయుక్త కార్యదర్శి లు గా టి .శ్రీనివాసులు ,యం అవినాష్ శెట్టి , వేణు గోపాల్ , నరసింహులు ,సంఘ సభ్యులుగా డా . రుద్రరెడ్డి , టి .ఆదినారాయణ , టి . సురేంద్ర లు ఎంపిక అయినారూ కార్యక్రమంలో పి. విజయ కుమార్ , పి సునీల్ కుమార్ , సుధాకర్ బాబు , పలువురు క్రీడా సంఘాల నాయకులు , ప్రతినిధులు హాజరై తమ్స్ మద్దతు తెలిపి క్రీడా ఎన్నికలకు సహకరించారు

## ప్రజలకు ప్రభుత్వానికి వారధులుగా కన్వీనర్లు, గృహసారధుల వ్యవస్థ పనిచేస్తుంది.

ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి.




ఆత్మకూరు... (ఫిబ్రవరి 06 సోమవారం ).నెల్లూరు జిల్లా ఆత్మకూరు పట్టణంలో సచివాలయాల కన్వీనర్లతో, గృహసారదులు, సచివాలయ వాలింటర్లతో సోమవారం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా ఆత్మకూరు శాసన సభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి, నియోజకవర్గ పరిశీలికులు గురుమోహన్ నేతృత్వం లో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ ప్రత్యామ్నాయ వ్యవస్థగా కన్వీనర్ల, గృహసారధుల వ్యవస్థ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆలోచనలనుండి పురుడు పోసుకుందని, భవిష్యత్తులో ఈ వ్యవస్థ అద్భుతంగా పనిచేస్తుందని, మూడున్నర సంవత్సర కాలం నుండి జగన్మోహన్ రెడ్డి వాలంటరీ వ్యవస్థ మెరుగైన సేవలు నేటికీ అందిస్తుందని, కరోనా సంక్షోభ పరిస్థితుల్లో వాలంటరీ సేవలు ప్రజలు అందుకున్నారని, ప్రజలకు మరింత సేవ చేయాలనే దృక్పథం తోటి ఈ కన్వీనర్ల వ్యవస్థ పనిచేస్తుందని, వాలంటరీ సేవలు యధాప్రకారంగా కొనసాగతాయని, గృహసారధుల సేవలు వకింత ముందుగా పనిచేయడానికి సమస్యలను పరిష్కరించే దిశగా ఉంటాయని తెలిపారు. ఆత్మకూరు రూరల్ మండలం కన్వీనర్ గా వల్లభనేని రాజేంద్ర నాయుడు, మున్సిపాలిటీ కన్వీనర్ గా డాక్టర్ ఆదిశేషయ్యను నియమించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరమణమ్మ, వైస్ చైర్మన్లు డాక్టర్ శ్రవణ్ కుమార్, సర్దార్, ఎంపీపీ కేత వేణుగోపాల్ రెడ్డి, వైసీపీ పార్టీ కన్వీనర్లు ఆల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, జితేంద్ర రెడ్డి, వైసిపి నాయకులు వల్లభనేని రాజేంద్ర నాయుడు, డాక్టర్ ఆదిశేషయ్య, కొండ వెంకటేశ్వర్లు, ఇందూరు వెంకటరమణారెడ్డి, మున్సిపాలిటీ కౌన్సిలర్లు, వాలంటరీలు, వైసిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగి ఆత్మహత్య

విజయవాడ కృష్ణా జిల్లా పెనమలూరు పీఎస్ పరిధిలో ప్రభుత్వ ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంట్లో బెల్ట్ తో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు విజయవాడ ఆడిటర్ జనరల్ కార్యాలయంలో అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసరుగా పని చేస్తున్న అగిరస బాబు. విగతజీవిగా చూసిన భార్య అనూష పోలీసులకు సమాచారం ఇచ్చింది. పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసారు. దర్యాప్తు చేస్తున్నారు.

# గీతా గోవిందం 2.. అందరికి అవసరమే..

విజయ్ దేవరకొండ హీరో పరశురాం దర్శకత్వంలో తెరకెక్కిన ఫీల్ గుడ్.లవ్ స్టోరీ గీతాగోవిందం రష్మిక మందన ఈ సినిమాలో హీరోయిన్ గా నటించిన సంగతి అందరికీ తెలిసిందే. మినిమమ్ బడ్జెట్ తో తెరకెక్కి సూపర్ హిట్ టాక్ సొంతం చేసుకుని ఏకంగా 130 కోట్లు కలెక్ట్ చేసిన చిత్రంగా ఈ మూవీ నిలిచింది. గీతా ఆర్ట్స్ ప్రొడక్షన్ లో భారీ కలెక్షన్స్ సొంతం చేసుకున్న మూవీగా రికార్డు సృష్టించింది. విజయ్ దేవరకొండ రష్మికకి ఈ సినిమా స్టార్ ఇమేజ్ను తీసుకొచ్చింది. గీతా ఆర్ట్స్ నుంచి బన్నీ వాసు ఈ సినిమాతో.సూపర్ సక్సెస్ను అందుకొని స్టార్ నిర్మాతల సరసన చేరాడు.ఇదిలా ఉంటే సర్కారు వారి పాట సినిమా తర్వాత.పరశురాం దర్శకత్వంలో ఇప్పటి వరకు మరో సినిమా మళ్ళీ తెరకెక్కలేదు. నాగచైతన్యతో సినిమా ప్లాన్ చేసినా కూడా అది సెట్స్ పైకి వెళ్ళలేదు. నాగచైతన్య ప్రస్తుతం వెంకట్ ప్రభు దర్శకత్వంలో.కస్టడీ అనే సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా తర్వాత పరిశ్రమతో చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.ఇదిలా ఉంటే ఇప్పుడు. గీతా ఆర్ట్స్ 2 నుంచి పరశురాం మరో సినిమా చేయడానికి.గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లుగా తెలుస్తోంది. అయితే ఇది గీతా గోవిందం సినిమాకి సీక్వెల్ అనే మాట ఇప్పుడు టాలీవుడ్లో జోరుగా చక్కర్లు కొడుతోంది. గీతగోవిందం సినిమా తర్వాత బన్నీ వాసుకి కూడా సరైన సక్సెస్ ఇప్పటి వరకు రాలేదు.ఈ నేపథ్యంలో



పరిశ్రమతో ఇప్పుడు గీతగోవిందం సీక్వెల్కి రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. తాజాగా ఈ సినిమా స్క్రిప్ట్ వర్క్ పరిశ్రమ మొదలు పెట్టినట్లుగా టాలీవుడ్ సర్కిల్స్లో వినిపిస్తున్న మాట అయితే ఈ సినిమా రౌడీ స్టార్ విజయ్ దేవరకొండతో చేస్తాడా? లేదంటే మరోవైపు వేరొక హీరోని చూస్తారా?అనేది తెలియాల్సి ఉంది.రష్మిక మందన్న కూడా బాలీవుడ్ లో యానిమల్ సినిమాతో.తెలుగులో పుష్ప మూవీతో ఫుల్ బిజీగా ఉన్న నేపథ్యంలో మరో కొత్త హీరోయిన్ కోసం వెళ్లే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం. కాన్సెప్ట్ పరంగా గీత గోవిందం ఫ్రాంచైజ్ గా తీసుకున్న కొత్త వాళ్ళతోనే మినిమమ్ బడ్జెట్ తోనే ఈ సినిమా తెరకెక్కించడానికి దర్శకుడు పరశురాం నిర్మాత బన్నీ వాసు ప్లాన్ చేసుకున్నట్లుగా టాక్ వినిపిస్తోంది.అయితే ఈ సినిమా ఈ ఏడాదిలో సెట్స్పైకి వెళ్తుందా? లేదంటే వచ్చే ఏడాది కోసం చేయాలా అనేది ఇంకా తెలియాల్సి ఉంది. అయితే లైగర్ లాంటి డిజాస్టర్ తర్వాత విజయ్ దేవరకొండ ప్రస్తుతం శివ నిర్వాణ దర్శకత్వంలో ఖుషి గౌతం తిన్ననూరి దర్శకత్వంలో ఒక పోలీస్ కాప్ స్టోరీ చేస్తోన్న సంగతి తెలిసిందే. ఈ రెండు సినిమాల తర్వాత పరశురాం చేస్తున్న ఈ స్క్రిప్ట్ వినే అవకాశం ఉందని.విజయ్ దేవరకొండ ఫ్యాన్స్ భావిస్తున్నారు.

# కియారా – సిద్ధార్థ్ పెళ్లికి మెగా హీరో!

బాలీవుడ్ క్రేజీ జోడీ సిద్ధార్థ్ మల్హోత్రా కియారా అద్వానీల వివాహానికి ఏర్పట్లు జరగుతున్న విషయం తెలిసిందే. ఫిబ్రవిర 6న వీరి వివాహం అత్యంత అట్టహాసంగా జరగబోతోంది. రాజస్థాన్ లోని జైసల్మేర్ లో గల సూర్య గఢ్ ఫైవ్ స్టార్ హోటల్ లో సిద్ధార్థ్ మల్హోత్రా కియారా ల వివాహం అంగరనంగ వైభవంగా జరగనుంది.ఇందు కోసం ఇరు కుటుంబాల వారు భారీ స్థాయిలో ఏర్పాట్లు కూడా చేయడం మొదలు పెట్టారు. వీరి వివాహానికి హాజరయ్యే సెలబ్రిటీల సంఖ్య కూడా భారీ స్థాయిలోనే వుండనుందని తెలుస్తోంది.సిద్ధార్థ్ మల్హోత్రా కియారా వివాహానికి భారీ స్థాయిలో బీటౌన్ తో పాటు టాలీవుడ్ కు చెందిన సెలబ్రిటీలు హాజరయ్యే అవకాశం వుందని తెలుస్తోంది. 2019లో తొలి సారి సిద్ధార్థ్ మల్హోత్రా కియారా కలిసి 'షేర్ షా' అనే మూవీలో కలిసి నటించారు. ఈ మూవీ చిత్రీకరణ సమయంలోనే ఇద్దరి మధ్య మంచి అనుబందం ఏర్పడిందట. ఈ మూవీలో వీరి కెమిస్ట్రీపై ప్రశంసలు లభించడం ఈ ఇద్దరిలోనూ ప్రేమ చిగురించడానికి బాటలు వేసిందని బాలీవుడ్ టాక్.తమ ప్రేమని ఈ క్రేజీ జంట పెద్దల అంగీకారంతో పెళ్లి పీటలెక్కిస్తున్నారు. వీరి ప్రేమకు ఇరు కుటుంబాల వారు అమోదం తెలపడంతో వీరి ప్రేమ కాస్త పెళ్లిదాకా వెళ్లిందని చెబుతున్నారు. ఇదిలా వుంటే ఇప్పటికే రాజస్థాన్ లోని జైసల్మేర్ లో గల సూర్య గఢ్ ఫైవ్ స్టార్ హోటల్ లో సిద్ధార్థ్ మల్హోత్రా కియారా ల వివాహ ఏర్పాట్లు మొదలయ్యాయి. శనివారం హల్దీ మెహెందీ ఫంక్షన్ లని అట్టహాసంగా నిర్వహించబోతున్నారు.సిద్ధార్థ్ మల్హోత్రా కియారా ల వివాహానికి సెలబ్రిటీల్లో చాలా తక్కువ మందికే ఆహ్వానాలు అందినట్టుగా సమాచారం. అందులో టాలీవుడ్ స్టార్ హీరో రామ్ చరణ్ కూడా వున్నట్టుగా తెలుస్తోంది.బాలీవుడ్ నుంచి షాహీద్ కపూర్ తో పాటు మరి కొంత మంది సెలబ్రిటీలు హాజరయ్యే అవకాశం వుందని తెలుస్తోంది. ప్రస్తుతం కియారా అద్వానీ తెలుగులో శంకర్ దర్శకత్వంలో రామ్ చరణ్ హీరోగా రూపొందుతున్న పాన్ ఇండియా మూవీలో నటిస్తోంది



# ఒసామా బిన్ లాడెన్...గడాఫీ..హిట్లర్ పంపాడు బే

యంగ్ అండ్ డైనమిక్ హీరో అఖిల్ అక్కినేని కథానాయకుడిగా నటిస్తున్న లేటెస్ట్ స్పై యాక్షన్ థ్రిల్లర్ 'ఏజెంట్'. స్టైలిష్ డైరెక్టర్ సురేందర్ రెడ్డి ఈ మూవీని తెరకెక్కిస్తున్నాడు. ఏకే ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై అత్యంత భారీ స్థాయిలో అఖిల్ కెరీర్ లోనే మునుపెన్నడూ చేయని భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా మూవీగా తెరకెక్కి స్తున్నారు. గత కొన్ని నెలలుగా వరుస రీ షూట్ ల కారణంగా రిలీజ్ వాయిదా పడుతూ వస్తున్న ఈ మూవీ కోసం అక్కినేని అభిమానులు ఆశగా ఎదురు చూస్తునా న్నరు.అయితే తాజాగా వారి నిరీక్షణ ఫలించి ంది. ఫైనల్ గా 'ఏజెంట్' టీమ్ అక్కినేని అభిమానులకు శనివారం గుడ్ న్యూస్ చెప్పిం ది. గత కొంత కాల ంగా అద ంగో ఇదుగో అంటూ ఊరిస్తూ వస్తున్న 'ఏజె ంట్' మూవీని సమ్మర్ కానుకగా ఏప్రిల్ 28న విడు దల చేస్తున్నట్టు ప్రకట ించేసి ంది. భారీ బడ్జెట్ తో చేసిన పాన్ ఇండియా మూవీ కాబట్టి సమ్మర్ బరిలో దిగితేనే పర్ ఫెక్ట్ గా వుంటుందని భావిం చిన మేకర్స్ ఫైనల్ గా 'ఏజెంట్' ని సమ్మర్ కు రిలీజ్ చేస్తున్నట్టుగా ప్రకటించేశారు.శనివారం ఈ విషయాన్ని వెల్లడిస్తూ మేకర్స్ ఓ వైల్డ్ వీడియోని కూడా అభిమానులతో పంచుకుంది. అఖిల్ ముఖానికి మాస్క్ తో కవర్ చేసి ఓ ఛైర్ లో కూర్చో బెట్టి నీ పేరేంటో చెప్పు అంటూ వైల్డ్ గా ఓ వ్యక్తి టార్చర్ చేస్తున్నాడు. ఒళ్లంతా రక్తం ఓడుతున్నా తనేవరో చెప్పకుండా ఎదుటి వ్యక్తి సహనాన్ని పరీక్షిస్తున్నాడు. కరుడు గట్టిన సదరు వ్యక్తి మళ్లీ 'పోలీసా... రా నా..ఎనీ ఏజెన్సీ...ఈ నెట్ వర్క్ లోకి నిన్ను ఎవడు పంపాడ్రా..?అని ప్రశ్నిస్తుంటే..ఒసామా బిన్ లాడెన్...గడాఫీ..హిట్లర్ పంపాడు బే.. అని అఖిల్ సమాధానం చెప్పడం..ఆ సమాధానానికి చిర్రెత్తుకొచ్చిన సదరు వ్యక్తి 'సాలే బోల్.. బోల్ సాలే.. అని పిడిగుద్దులు కురిపించడం.. ఆ వెంటనే అఖిల్ ముఖం అంతా రక్తంతో 'సాలే నహీ వైల్డ్ సాలే బోల్' అంటూ తనని తాను అభివర్ణించుకుంటూ వైల్డ్ గా రియాక్ట్ అవుతున్న తీరు సినిమాపై అంచనాల్ని పెంచేస్తోంది. ఈ వీడియోతో సినిమాలో అఖిల్ క్యారెక్టర్ ఎంత వైల్డ్ గా వుండబోతోందో జస్ట్ షాంపిల్ గా చూపించినట్టుగా వుంది.సినిమా కోసం శారీరకంగా అఖిల్ కఠోరంగా శ్రమించినట్టుగా తెలుస్తోంది. సినిమాలో డిఫరెంట్ మేకోవర్ తో కనిపించడానికి అఖిల్ సిక్స్ ప్యాక్ చేశాడు. అంతే కాకుండా తన క్యారెక్టర్ మేకోవర్ కోసం మరిన్ని జాగ్రత్తలు తీసుకున్నాడు.గత చిత్రాలకు పూర్తి భిన్నంగా అఖిల్ ఇందులో లాంగ్ హెయిర్ తో డిఫరెంట్ లుక్ తో కనిపించబోతున్నాడు. సాక్షి వైద్య హీరోయిన్ గా పరిచయం అవుతున్న ఈ మూవీలోని కీలక అతిథి పాత్రలో మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి నటిస్తున్నారు. హిప్ అప్ తమిళ సంగీతం అందిస్తున్న ఈ మూవీకి వక్కంతం వంశీ స్టోరీని అందివ్వగా రసూల్ ఎల్లోర్ సినిమాటోగ్రాఫర్ గా వ్యవహరిస్తున్నారు.




# ఆరోజు కోహ్లీ బుమ్రాతో మాట్లాడతా అంటే నేనే వద్దన్నా! ఎందుకంటే




జస్ప్రీత్ బుమ్రా.. టీమిండియా తరఫున 2018లో టెస్టుల్లో అడుగుపెట్టాడు. సౌతాఫ్రికా పర్యటనలో భాగంగా ప్రొటీస్ జట్టుతో జరిగిన సిరీస్తో అరంగేట్రం చేశాడు.తన మొదటి అంతర్జాతీయ టెస్టు మ్యాచ్లోనే నాలుగు వికెట్లు తీసి సత్తా చాటాడు. ఏడాది ముగిసేసరికి తొమ్మిది టెస్టులాడి.. 48 వికెట్లు తన ఖాతాలో వేసుకుని ప్రశంసలు అందుకున్నాడు.ఈ క్రమంలో, ఆ తర్వాత టెస్టు క్రికెట్ ప్రయాణంలో తనకు ఎదురైన సవాళ్లను స్వీకరించిన బుమ్రా.. వాటిని అధిగమించి భారత జట్టులో పేస్ దళ నాయకుడిగా ఎదిగాడు. ఇదిలా ఉంటే, 2018-19లో ఆస్ట్రేలియా టూర్ సందర్భంగా మొదటి స్పెల్ వేసిన బుమ్రా పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు.కోహ్లి మాట్లాడతా అన్నాడుదీంతో.. నాటి కెప్టెన్ విరాట్ కోహ్లి.. బుమ్రా దగ్గరకు వెళ్లి తనతో గేమ్ ప్లాన్ గురించి చర్చించాలని అనుకున్నాడట. అయితే, అప్పటి కీలక బౌలర్ ఇషాంత్ శర్మ కోహ్లిని వద్దని వారించాడట. తానెందుకు అలా చేశానన్న అంశం గురించి ఇషాంత్ తాజాగా వెల్లడించాడు.క్రిక్‌బజ్ షోలో మాట్లాడుతూ.. "బుమ్రా నాయకుడిగా ఎదుగుతాడని నాకెప్పుడో తెలుసు. 2018లో జరిగిన ఘటన నాకింకా గుర్తుంది. మేము ఆస్ట్రేలియాలో టెస్టు ఆడుతున్న సమయంలో తను ఆరంభంలో మెరుగ్గా బౌలింగ్ చేయలేకపోయాడు.నేను అందుకే వద్దన్నానుఅప్పుడు విరాట్ వచ్చి.. "నేను తనతో మాట్లాడాలనుకుంటున్నా" అని చెప్పాడు. వెంటనే నేను వద్దని తనని వారించాను. బుమ్రా తెలివైన బౌలర్. పరిస్థితిని అర్థం చేసుకుని అందుకు తగ్గట్లు బౌలింగ్ చేయగలడు అని చెప్పాను. బుమ్రా దానిని నిరూపించాు.టెస్టు క్రికెట్లో పరిస్థితులకు అనుగుణంగా అప్పటికప్పుడు బౌల్ చేయడం అత్యంత ప్రధానం. బుమ్రా ఆ పని చేసి చూపించాడు" అని ఇషాంత్ చెప్పుకొచ్చాడు. కాగా 2018-19 నాటి తొలి టెస్టులో బుమ్రా మొత్తంగా 6 వికెట్లతో సత్తా చాటాడు. అడిలైడ్లో జరిగిన ఆ మ్యాచ్లో భారత్ 31 పరుగుల తేడాతో గెలుపొందింది.అదేవిధంగా సిరీస్ను 2-1తో కైవసం చేసుకుంది.గాయాల బెడద ఇక టీమిండియా తరఫున ఇప్పటి వరకు 30 టెస్టులాడిన బుమ్రా 128 వికెట్లు కూల్చాడు. ఎనిమిది సార్లు ఐదు వికెట్లు కూల్చిన(ఒక మ్యాచ్లో) ఘనత సాధించాడు. అయితే, గత కొంతకాలంగా వెన్నునొప్పి కారణంగా జట్టుకు దూరమైన బుమ్రా.. ఎప్పుడు జట్టులోకి వస్తాడో తెలియని పరిస్థితి.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190